


బలవంతంగా చందాలు వసూలు చేయొద్దు

- వినాయక చవితి పండుగకు సూచనలు
- ఇన్‌చార్జి సీపీ చంద్రశేఖర్‌రెడ్డి

4

ఇన్‌చార్జి పోలీస్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



సిద్దిపేట
20
గురువారం 3 ఆగస్టు 2017



రిపేర్ ఆగింది!

సిద్దిపేటలోని ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ సెంటర్

నిరంతర విద్యుత్ సరఫరాకు కొత్త సమస్య వచ్చిపడింది. లోవోల్టేజీ సమస్యను అధిగమించేందుకు వినియోగిస్తున్న ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరింగ్ సెంటర్‌లో సమ్మె మొదలైంది. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులతో సమానంగా తమనూ రెగ్యులర్ చేయాలనే డిమాండ్‌తో ఈనెల ఒకటి నుంచి నిరసన ప్రారంభించారు. ఫలితంగా ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్‌కు బ్రేక్ పడింది.

5

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట

- ట్రాన్స్‌ఫార్మర్ సెంటర్లలో మొదలైన సమ్మె
- పనులకు దూరంగా కార్మికులు
- తమను రెగ్యులర్ చేయాలని నిరసనలు
- షెడ్లలోనే నిలిచిన 240 ట్రాన్స్‌ఫార్మర్లు
- ఖరీఫ్‌లో ఇబ్బందులు తలెత్తే అవకాశం

పరిశ్రమలకు సర్కారు ప్రోత్సాహం

- స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు : కలెక్టర్
- జగదేవ్‌పూర్‌లో కోషర్ ఫార్మా కంపెనీ ప్రారంభం


4



ఫార్మా కంపెనీని పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట్రామారెడ్డి, అధికారులు

దర్జాగా.. కబ్జా

5



- బడాబాబుల చేతుల్లో ప్రభుత్వ భూములు
- ప్రజావసరాలకు అందని స్థలాలు
- ప్రభుత్వ భూముల గుర్తింపులో అధికారుల నిర్లక్ష్యం

ప్రస్తుతం కబ్జాదారు పేరుపైకి మారిన ప్రభుత్వ భూమి

ఇంటర్వ్యూ



అవినీతి అక్రమాలకు తావులేకుండా

డబుల్ బెడ్‌రూం ఇళ్లు

• మడుపు భూంరెడ్డి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్

కొండపాక : ఎలాంటి అవినీతి అక్రమాలకు తావులేకుండా నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్టు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్ మడుపు భూంరెడ్డి చెప్పారు. పలు విషయాలపై ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు.

రాష్ట్రంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం ఎలా సాగుతోంది ?

డబుల్ బెడ్ ఇళ్ల నిర్మాణం చురుగ్గా సాగుతోంది. పేదల కనీస వసతి అయిన సొంతింటి కల నెరవేర్చడానికి సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా ఈ పథకాన్ని రూపొందించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావొస్తున్నాయి ?

ఇప్పటివరకు లక్షా 60 వేల గృహాలు పూర్తికావొస్తున్నాయి. దసరాకు 49 వేల ఇళ్లలో గృహ ప్రవేశాలుంటాయి.

గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ని ఇళ్లు నిర్మించనున్నారు ?

గ్రామీణ ప్రాంతాలు విడివిడిగా కాలనీలుగా ఇళ్లను నిర్మిస్తున్నాం. ఈ బడ్జెట్‌లో రూ. 17 వేల కోట్ల నిధులు కేటాయించారు. 31 జిల్లాలో 3 లక్షల గృహాలు నిర్మించడం లక్ష్యం.

పూర్వపు మెదక్ జిల్లాలో ఎన్ని గృహాలు మంజూరు చేశారు.

నిర్మాణాలు ఎంతవరకు వచ్చాయి ?

ఉమ్మడి జిల్లాలో 11,883 ఇళ్లకు కలెక్టర్లు అనుమతి ఇవ్వగా అందులో 2203 లబ్ధిదారులకు ఎంపిక చేశాం. 8796 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. వివిధ దశల్లో పనులు సాగుతున్నాయి.

సిద్దిపేట జిల్లాలో ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయి ?

సిద్దిపేట జిల్లాలో 8092 ఇళ్లు మంజూరు కాగా వాటి నిర్మాణాలు సాగుతున్నాయి. 568 ఇళ్లు పూర్తయ్యాయి. లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించి అప్పగించాం.

ఇళ్ల నిర్మాణాల పర్యవేక్షణ నిర్మాణ బాధ్యతలు ఎవరు చూస్తున్నారు ?

పేదలకు సొంతింటి కల నెరవేర్చడం కోసం సీఎం కేసీఆర్ లక్ష్యం. పేదల కళ్లలో ఆనందాన్ని చూడటం సీఎం కోరిక. ఆ దిశగా డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించాలని నిర్ణయించారు. లబ్ధిదారుల ఎంపిక, నిర్మాణం పూర్తయ్యాక లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించే దాకా అంతా జిల్లా కలెక్టర్ల ఆధీనంలో పనులు సాగుతాయి. ఇళ్ల నిర్మాణంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారం అందించడాన్ని బాధ్యతగా తీసుకుంటున్నారు. గతంలో గృహ నిర్మాణ సంస్థలో పని చేసిన ఉద్యోగులను వివిధ శాఖలకు కేటాయించారు. ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్, ఆర్ అండ్‌బీ, ఇరిగేషన్, ఐటీడీఏ శాఖల వారు నిర్మాణ పనులు చూస్తున్నారు.



ఉద్యోగపర్వం





విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్

చరిత్రాత్మకం

విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ చరిత్రాత్మకమని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ఐఎన్‌టీయూసీ (327) రీజినల్ అధ్యక్షుడు సార ప్రభాకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి భూపాల్‌రెడ్డి తెలిపారు. అయితే విద్యుత్ సంస్థలో పని చేస్తున్న సిబ్బందికి సరైన సామగ్రి అందజేయకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ప్రతి గ్రామానికి ఒక జూనియర్ లైన్‌మన్‌ను నియమించాలని.. నాణ్యమైన పరికరాలను వాడేలా కాంట్రాక్టర్లపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. రెగ్యులరైజ్ చేసిన కొత్త ఉద్యోగులకు ఓటు హక్కును కల్పించాకే విద్యుత్ ఉద్యోగుల యూనియన్‌కు ఎన్నికలు నిర్వహించాలన్నారు. అలాగే పలు విషయాలపై వారు మాట్లాడారు.. ఆ వివరాలు వారి మాటల్లోనే..

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్నముఖ్యమంత్రి కేసీఆర్
- 20,903 మంది విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాల్లో కొత్త వెలుగులు
- ప్రమాదాల నుంచి రక్షణకు సిబ్బందికి సామగ్రిని అందజేయాలి
- సరైన మెటీరియల్ ఉపయోగించేలా కాంట్రాక్టర్లను ఆదేశించాలి
- విద్యుత్ ఉద్యోగుల యూనియన్ (ఐఎన్‌టీయూసీ) రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులు సార ప్రభాకర్‌గౌడ్, భూపాల్‌రెడ్డి

సంగారెడ్డి టౌన్ : రాష్ట్రంలో 20,903మంది కాంట్రాక్టు ఉద్యోగులను ఆర్టిజన్లుగా గుర్తించి విద్యుత్ సంస్థలో విలీనం చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విద్యుత్ బోర్డులోనే చరిత్రాత్మక నిర్ణయం. 25 సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా చేరి విధులు నిర్వహిస్తున్న వారికి రెగ్యులరైజ్ చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్, ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావులకు 20,903 ఉద్యోగుల కుటుంబాలు రుణపడి ఉంటాయి. ప్రభుత్వ నిర్ణయంతో ఉమ్మడి మెదక్ జిల్లాలో 1850 మంది కాంట్రాక్టు ఉద్యోగులుండగా 1736 మంది ఉద్యోగులకు రెగ్యులరైజ్ అయింది. ఇందులో హైస్కిల్డ్ కింద 14 మంది, స్కిల్డ్ కింద 1452 మంది, సెమీ స్కిల్డ్ కింద 134 మంది, అన్‌స్కిల్డ్ కింద 136 మంది కాంట్రాక్టు ఉద్యోగులు రెగ్యులరైజ్ కానున్నారు. తెలంగాణ సాధన కోసం సాగిన ఉద్యమంలో విద్యుత్ ఉద్యోగుల పాత్ర అమోఘం. మా సేవలు గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం రెగ్యులరైజ్ చేసి 20,903 మంది విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం వల్లే ఉద్యోగులకు పదోన్నతులు, కొత్త ఉద్యోగాలు లభిస్తున్నాయి.

ఎర్త్ రాడ్‌లు లేకపోవడం వల్లే ప్రమాదాలు

విద్యుత్ సంస్థలో పని చేస్తున్న జూనియర్ లైన్‌మెన్లు, హెల్పర్లు, లైన్‌మెన్లకు ఎర్త్ రాడ్‌లు సరఫరా చేయకపోవడం వల్లే విద్యుత్ ప్రమాదాలు కొనసాగుతున్నాయి. విద్యుత్ బోర్డు నుంచి ఎర్త్‌రాడ్లు, రబ్బర్ హ్యాండ్‌గ్లౌజులు, హెల్మెట్లు, రెయిన్‌కోర్టులు, షూస్‌లు సరఫరా అవుతున్నప్పటికీ స్టోర్ రూంలకే పరిమితం అవుతున్నాయి. కింది స్థాయి సిబ్బందికి వాటిని అందజేయడం లేదు. దాంతో విద్యుత్ సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, కరెంట్ తీగల వల్ల ప్రమాదాలు సంభవించి ఉద్యోగులు మృత్యువాత పడుతున్నారు. కిందిస్థాయి ఉద్యోగులందరికీ ఎర్త్‌రాడ్‌లు, రబ్బర్ హ్యాండ్ గ్లౌజులు, హెల్మెట్‌లు, రెయిన్‌కోర్టులు, షూస్‌ను పంపిణీ చేయాలి. అలాగే ప్రతి గ్రామానికి ఒక జూనియర్ లైన్‌మన్‌ను నియమించినప్పుడే నాణ్యమైన విద్యుత్ సేవలను అందించగలుగుతాము.

కాంట్రాక్టర్లపై ఒత్తిడి పెంచాలి

విద్యుత్ స్తంభాలు, సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో పాటు తదితర పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల విద్యుత్ ఉద్యోగులు ఇబ్బందుల పాలవుతున్నారు. నాణ్యమైన పరికరాలను వాడేలా కాంట్రాక్టర్లపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరమున్నది. బ్రాండెడ్ మెటీరియల్‌ను వాడకపోవడం వల్ల విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో ఉద్యోగులతో పాటు సాధారణ పౌరులు, మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి.

కొత్త ఉద్యోగులకు ఓటు హక్కు కల్పించాలి

రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసిన కొత్త ఉద్యోగులకు ఓటు హక్కును కల్పించిన తర్వాతే విద్యుత్ ఉద్యోగుల యూనియన్‌కు ఎన్నికలు నిర్వహించాలి. ఈ నెల 8న నిర్వహించాల్సిన విద్యుత్ ఉద్యోగుల యూనియన్ ఎన్నికలు సెప్టెంబర్ 8నాటికి వాయిదా పడ్డాయి. కొత్తగా పర్మినెంట్ అయిన 1736 మంది ఉద్యోగులకు ఓటు హక్కు కల్పించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలి. అప్పటి వరకు ఎన్నికలు నిర్వహించకుండా వాయిదా వేయాలి.

రేషన్ డీలర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

• శశికాంత్, రేషన్ డీలర్ల అసోసియేషన్ సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు

ఉద్యోగపర్వం



రేషన్ డీలర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రజలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తూ రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రేషన్ డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నెలకు కనీస వేతనంగా రూ.30 వేలు అందించాలి. రేషన్ డీలర్లకు వడ్డీలేని రుణాలు, కుటుంబసభ్యులకు హెల్త్ కార్డులు, ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి. ప్రజలకు నిత్యావసర వస్తువులు బియ్యం, కందిపప్పు, చక్కెర, గోధుమలు, గోధుమపిండి, సబ్బులు, పేస్ట్, టూత్ బ్రష్‌లు ఇతరత్రా 16 రకాల సరుకులు అందించి వాటి పై డీలర్లకు రూ. 2 చొప్పున కమీషన్ ఇవ్వాలి. మంత్రి ఈటెల రాజేందర్ నెల రోజుల సమయంలో డీలర్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి హామీ మేరకు నిరాహార దీక్షను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నాం. ఇచ్చిన గడువులోపల సమస్యలు పరిష్కరించకుంటే తిరిగి సమ్మె చేస్తాం. **- సంగారెడ్డి రూరల్**

పంటలకు రక్షణగా పశుపతినాథ్

భక్తి

• గంగాధర శర్మ, పురోహితుడు



తమ పనులకు వెళ్లే ముందు గ్రామంలోని పశుపతినాథ్ ఆలయంలో శివుడిని దర్శించుకుని వెళ్తే అనుకున్న పనుల్లో విజయం సాధిస్తారని భక్తుల నమ్మకం. సంగారెడ్డి మండలం ఫసల్‌వాది గ్రామంలో గ్రామ పెద్దలు, గ్రామస్థులు కలిసి తమ సామర్థ్యాన్ని బట్టి చందాలు వేసుకుని 2011లో ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయంలో లక్ష్మీగణపతి, ఆంజనేయస్వామి ఆలయాలు ఉన్నాయి. ఎక్కడా లేని విధంగా ఆలయాలకు టేకు కలపతో తయారు చేసిన తలుపులను అమర్చారు. ఈ ఆలయంలో రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా మర్కట లింగం కలిగి ఉండడం విశేషం. ఈ గ్రామంలో దో ఫసల్ (రెండు పంటలు) పండుతుండడం వల్ల ఎల్లప్పుడు పంటలు పాడవకుండా సుభిక్షంగా ఉండాలని ఈ ఆలయానికి పశుపతినాథ్ ఆలయంగా నామకరణం చేశారు. ఈ ఆలయంలో మహాశివరాత్రికి అభిషేకాలతో పాటు వరలక్ష్మి వ్రతాలు, హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తారు. ప్రతి యేట మార్చిలో ఆలయ వార్షికోత్సవాలు నిర్వహిస్తారు. **- సంగారెడ్డి రూరల్**



విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- కార్పొరేట్‌కు దీటుగా గురుకుల విద్యాలయాల ఏర్పాటు
- టీఆర్‌ఎస్వీ సమావేశంలో ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్

హుస్నాబాద్‌రూరల్: బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల సంక్షేమమే టీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని లక్ష్మి గార్డెన్‌లో నిర్వహించిన టీఆర్‌ఎస్వీ సభ్యత్వ సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం చేయనివిధంగా విద్యార్థుల సంక్షేమం కోసం టీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలుచేస్తోందన్నారు. కార్పొరేట్ సంస్థలకు దీటుగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసిఆర్‌కే దక్కిందన్నారు. విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.12,705 కోట్లు కేటాయించిందన్నారు. మధ్యాహ్న హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. అంతేకాకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్యనభ్యసించడానికి ప్రభుత్వం తరపున స్కాలర్‌షిప్స్ అందిస్తున్నదన్నారు. బంగారు తెలంగాణే లక్ష్యంగా అన్ని వర్గాల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషిచేస్తున్న ప్రభుత్వం తమదేనన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు స్వాగతిస్తున్నారని ఆయన చెప్పారు. టీఆర్‌ఎస్వీ పట్టణాధ్యక్షుడు ఎస్‌కె అఫ్రోద్దీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్‌గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపెల్లి పర్శరాములు, టీఆర్‌ఎస్వీ నాయకులు దీకొండ ప్రవీణ్‌కుమార్, భూక్య సుమన్‌నాయక్, జవహార్‌నాయక్, యూత్ అధ్యక్షుడు భూక్య రమేష్‌నాయక్, కొండ రాజు, సావుల వెంకటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్, విద్యార్థులకు సభ్యత్వ రశీదులనందిస్తున్న రాష్ట్ర పరిశీలకులు కిరణ్, పరశురామ్

భారీగా టీఆర్‌ఎస్వీ సభ్యత్వ నమోదు

హుస్నాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో బుధవారం చేపట్టిన టీఆర్‌ఎస్వీ సభ్యత్వ నమోదుకు భారీస్పందన లభించింది. విద్యార్థులకు రాష్ట్ర పరిశీలకులు కిరణ్‌గౌడ్, పరశురామ్ సభ్యత్వం అందించారు.



సమావేశానికి హాజరైన విద్యార్థులు

12 గంటల కరెంటే చాలు

- ట్రాన్స్‌కో ఏడీఏకు అఖిల పక్ష నాయకులు, రైతుల విన్నపం

గుమ్మడిదల: 24గంటలు కరెంట్‌తో బోర్లలో నీరు లేక మోటార్లు కాలిపోతున్నారని, 12గంటలు చాలంటూ గుమ్మడిదల, కానుకుంట రైతులు అఖిల పక్ష నాయకులు కలిసి ట్రాన్స్‌కో ఏడీఏకు విన్నవించారు. బుధవారం గుమ్మడిదల విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయంలో ట్రాన్స్‌కో ఏడీఏ శ్రీనివాస్ గుమ్మడిదల, కానుకుంట గ్రామ రైతులు, అఖిల పక్ష నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. కొంత కాలంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో వ్యవసాయానికి 24గంటల కరెంట్ సరఫరా అవుతోంది. 24గంటలు కరెంట్‌తో బోర్లలో నీరు అందరూ తోడేయడంతో మళ్లీ ఊరడం లేదని, మోటార్లు కాలిపోతున్నాయని రైతులు వివరించారు. నీళ్ల లేన ప్పుడు 24గంటలు కరెంట్ ఇచ్చినా ఏం లాభమని వారు ప్రశ్నించారు. ఇప్పటికే కానుకుంటలో 18 బోరు మోటార్లు కాలిపోయినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఏడీఏ శ్రీనివాస్ విషయం ఉన్నతాధికారులకు వివరిస్తానని ఏడీఏ తెలిపారు. కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు గోవర్ధన్‌రెడ్డి, కుమార్ గౌడ్, దేవేందర్‌రెడ్డి, సాయిరెడ్డి, వాసుదేవరెడ్డి, నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ తులసీదాస్, నర్సింగ్‌రావు, యాదిగిరి, ప్రదీప్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, దత్తు, శంకర్ పాల్గొన్నారు.



ఏడీఏకు వినతిపత్రం ఇస్తున్న అఖిలపక్ష నాయకులు

40 లీటర్ల నీలి కిరోసిన్ పట్టివేత



స్వాధీనం చేసుకున్న నీలి రంగు కిరోసిన్ క్యాన్లు

మనోహరబాద్ (తూప్రాన్): తూప్రాన్ మండలం ఇమాంపూర్ నుంచి మంగళవారం రాత్రి ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 40లీటర్ల నీలి రంగు కిరోసిన్ డబ్బాలను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మనోహరబాద్ మండలం రామాయపల్లి శివారులో వాహనాన్ని వెంబడించి పట్టుకున్నారు. అధికారులను చూసిన ఆటో డ్రైవర్ అందులోని డబ్బాలను కిందకు దింపి పారిపోయారు. ఇమాంపూర్ రేషన్ డీలర్ అక్రమంగా నీలి రంగు కిరోసిన్‌ను తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. కిరోసిన్‌ను స్వాధీనం చేసుకొని రామాయపల్లి పంచాయతీ భవనంలో భద్రపరిచినట్లు మనోహరబాద్ డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాస్ తెలిపారు. రేషన్ డీలర్‌పై చర్య తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

శ్రీరాములపల్లిలోని మరో ఆలయంలో చోరీ

- హుండీ తాళం పగులకొట్టి నగదు అపహరించిన దుండగులు
- 20 రోజుల క్రితం ఇదే గ్రామంలోని మార్కండేయ ఆలయంలో విగ్రహాల చోరీ

కోహెడ: కోహెడ మండలం శ్రీరాములపల్లి గ్రామ శివారులోగల రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. రోజు వారిగా ఆలయానికి బుధవారం వెళ్లిన పూజారి దేశిని శ్రీనివాస్, గౌడ సంఘం నేత బాలయ్య ఆలయ ప్రధాన గేటుకున్న తాళం పగిలి ఉండడాన్ని గమనించారు. లోపలికెళ్లి పరిశీలించగా ఆలయంలోని హుండీ తాళం పగులగొట్టి అందులో ఉన్న నగదును దొంగలు అపహరించుకుపోయినట్లు గుర్తించారు. సుమారు రూ.10వేలకు పైగానే హుండీలో నగదు ఉంటుందని వారన్నారు. పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు. కాగా, 20 రోజుల క్రితం ఇదే గ్రామంలోని భక్త మార్కండేయ ఆలయంలో పంచలోహ విగ్రహాలను కూడా దుండగులు చోరీచేయడంతో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు.




దుండగులు పగులగొట్టిన ఆలయ ప్రధాన ద్వారం తాళం, హుండీ

ఆసుపత్రులలో దరఖాస్తులకు ఆహ్వానం

సిద్దిపేట కల్చరల్: సిద్దిపేట జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో తాత్కాలిక పద్ధతిన ఔట్ సోర్సింగ్ కింద పనిచేయుటకు ఏంబీబీఎస్ అర్హత కలిగిన వైద్యుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ప్రవీణ్‌చందర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 14 పోస్టులున్నాయని, మహిళా వైద్యులకు ప్రాధాన్యమిస్తామని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులను సిద్దిపేట జిల్లా కేంద్రలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో ఈ నెల 7లోపు సమర్పించాలని ఆయన సూచించారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

చిన్నకోడూరు: ఆర్థిక ఇబ్బందులు తాళలేక మనస్థాపానికి గురైన చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామానికి చెందిన కొంతం కనకయ్యది(46) నిరుపేద కుటుంబం. ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యేవాడు. ఉన్న అర ఎకరంలో పత్తి వేశాడు. అప్పులు పెరిగిపోవడం, కుటుంబ పోషణ భారమవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన కనకయ్య, తన ఇంటి వెనుకాలున్న చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆతనికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ అశోక్ తెలిపారు.

చేనులో విషగుళికలు తిని నెమలి మృతి

సిద్దిపేట అర్బన్: సిద్దిపేట మండలం పొన్నాలలో జాతీయ పక్షి నెమలి విషగుళికలు తిని మృతిచెందింది. పొన్నాల మదిర బట్టరామన్నపల్లిలో ఓ చేనులో పడివున్న నెమలిని గమనించిన అంగన్‌వాడీ టీచర్ ఫారెస్టు అధికారులకు సమాచారమివ్వగా, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్యాం సుందర్ వచ్చి నెమలిని పరిశీలించి చేనులో చల్లిన విషగుళికలు తినడంవల్లే మరణించి ఉంటుందని చెప్పారు.



చేనులో మృతిచెందిన నెమలి

పాముకాటుతో బాలుడి మృతి



పాముకాటుతో మృతిచెందిన బాలుడు చింటు

సిర్గాపూర్: మండల కేంద్రమైన సిర్గాపూర్ పరిధిలోని సింగార్ బొగుడ తండాకు చెందిన సోనిబాయి, వెంకట్‌ల కుమారుడు చింటు(8) బుధవారం ఉదయం పాటు కాటుతో మృతి చెందాడు. కుటింబీకులు, తండా వాసులు తెలిపిన వివరాల ప్రకారం చింటు సిర్గాపూర్‌లోని వివేకానంద స్కూల్‌లో చదువుకుంటు న్నాడు. రోజూ మాదిరిగానే పాఠశాలకు సిద్ధమై మూత్ర విసర్జన కోసం ఇంటి వెనకకు వెళ్లగా పాముకాటు వేసిందని, దీంతో ఆసుపత్రికి తరలించే లోపే బాలుడు మృతి చెందాడని తెలిపారు. బాలుడి మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఏఐసీసీ సౌత్‌జోన్ కో ఆర్డినేటర్‌గా గీతారెడ్డి



జహీరాబాద్: ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) సౌత్‌జోన్ రీజనల్ కో ఆర్డినేటర్‌గా మాజీ మంత్రి, జహీరాబాద్ ఎమ్మెల్యే జె.గీతారెడ్డి నియమితులయ్యారు. ఈ నెల 1వ తేదీన ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ ఆదేశాల మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జనార్దన్ ద్వివేది గీతారెడ్డి నియామకాన్ని ఆమోదించారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీలో గీతారెడ్డికి కో ఆర్డినేటర్ పదవి రావడంతో కాంగ్రెస్ నాయకులు బుధవారం జహీరాబాద్‌లో టపాసులు పేల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. గీతారెడ్డికి జాతీయస్థాయిలో అరుదైన పదవి దక్కడం ఆమె పనితనానికి నిదర్శనమని పలువురు ప్రశంసిస్తున్నారు.



ఫార్మా కంపెనీని ప్రారంభిస్తున్న ఎంఎస్ఎన్‌రెడ్డి, కలెక్టర్ వెంకట్రామారెడ్డి

పరిశ్రమలకు సర్కారు ప్రోత్సాహం

- స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు : కలెక్టర్
- జగదేవ్‌పూర్‌లో కోషర్ ఫార్మా కంపెనీ ప్రారంభం

జగదేవ్‌పూర్: పరిశ్రమలకు ప్రభుత్వం అధిక ప్రోత్సాహం అందిస్తుందని కలెక్టర్ వెంకట్రామారెడ్డి అన్నారు. బుధవారం జగదేవ్‌పూర్‌లో కోషర్ లాగోస్టిక్ ఫార్మా కంపెనీని ఎంఎస్ఎన్ లాగోస్టిక్ చైర్మన్ ఎంఎస్ఎన్‌రెడ్డి, కలెక్టర్ వెంకట్రామారెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్రంలో పరిశ్రమలకు సర్కారు ఎంతగానో ప్రోత్సాహమందిస్తుందని పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు ఇవ్వడంతో పాటూ వారికి అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తుందన్నారు. పారిశ్రామికవేత్తలు కూడా ఇక్కడ పరిశ్రమలు పెట్టడానికి ముందుకొస్తున్నారని పేర్కొన్నారు.సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గమైన గజ్వేల్‌లోని జగదేవ్‌పూర్‌లో ఫార్మాకంపెనీ ఏర్పాటు చేయడం శుభపరిణామమని, ఈ కంపెనీ యాజమాన్యం స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం ఫార్మా కంపెనీని పరిశీలించారు. కంపెనీకి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కోషర్ లాగోస్టిక్ ఫార్మా కంపెనీ చైర్మన్ తిరుపతిరెడ్డి, డైరెక్టర్ జీవీరెడ్డి, మేనేజర్లు సంపత్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, ప్రతినిధులు రామ్మోహన్‌రెడ్డి, సతీశ్, జిల్లా వ్యవసాయాధికారి శ్రావణ్‌కుమార్, ఎంపీడీవో పట్టాభిరామారావు, తహసీల్దార్ నాగమణి, ఉపసర్పంచ్ కవిత శ్రీనివాస్‌రెడ్డి, ఈవోఆర్డీ రాంరెడ్డి, ఏపీవో శ్యామ్‌సుందర్‌రెడ్డి, వీఆర్వోలు తిరుపతి, హరీశ్ తదితరులున్నారు.

రంగనాయకుల కుడి కాలువకు సహకరించండి

- రైతులకు తగిన పరిహారం ఇస్తాం
- సిద్దిపేట ఆర్డీవో ముత్యంరెడ్డి

నంగునూరు : రంగనాయకుల కాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులు సహకరిస్తే తగిన నష్టపరిహారం అందేలా చూస్తామని సిద్దిపేట ఆర్డీవో ముత్యంరెడ్డి అన్నారు. బుధవారం నంగునూరు మండలం పరిషత్ కార్యాలయంలో మద్దూరు మండలం దానంపల్లి రైతులతో ఒప్పందపత్రాలపై సంతకాలు తీసుకొని మాట్లాడారు. అభివృద్ధి కార్యక్రమాలకు రైతులు సహకరిస్తే ప్రాజెక్టులు పూర్తయి తద్వారాసాగు నీరు అందుతుందన్నారు. దానంపల్లి రైతులకు తగు నష్టపరిహారం వచ్చేలా చూస్తామన్నారు ఇందుకు రైతులు సానుకూలంగా స్పందించారు. ఆయన వెంట ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, పలువురు ఉన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో ముత్యంరెడ్డి

బలవంతంగా చందాలు వసూలు చేయొద్దు

- ఇన్‌చార్జి సీపీ చంద్రశేఖర్‌రెడ్డి
- వినాయక చవితి పండుగకు సూచనలు

సిద్దిపేట క్రైం : సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో బలవంతంగా వినాయకచవితి చందాలు వసూలు చేయకూడదని ఇన్‌చార్జి పోలీస్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఐపీఎస్ అన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ శివకుమార్ సెలవులో వెళ్లినందున చంద్రశేఖర్ సీపీగా తాత్కాలిక బాధ్యతలు తీసుకున్నారు. బుధవారం అడిషనల్ సీపీ బాపురావు, ఏసీపీ నర్సింహారెడ్డి, సీఐ, ఎస్సైలతో కమిషనర్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. వినాయక మండపం ఏర్పాటు చేయాలనుకుంటే సంబంధిత పోలీసుస్టేషన్ నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. వినాయకుని మండపాన్ని రోడ్డుపక్కన ఖాళీ స్థలంలో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా నిర్మించాలన్నారు. వినాయకుని విగ్రహాల కమిటీ మెంబర్ల పేర్లను, అడ్రస్, ఫోన్ నెంబర్లను పోలీస్ స్టేషన్‌లో ఇవ్వాలని సూచించారు. గణేష్ మండపాలలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ నుంచి అనుమతి తీసుకొని కరెంటును వినియోగించుకోవాలన్నారు. విగ్రహాల దగ్గర బాక్స్ టైప్ స్పీకర్లనే వాడలని ముందుగా సౌండ్ పర్మిషన్ సంబంధిత స్టేషన్‌లో తీసుకోవాలని తెలియజేశారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు స్పీకర్లను వాడాలన్నారు. పెద్ద విగ్రహాలు ఏర్పాటు చేసిన వారు తప్పకుండా సీసీ కెమెరాలు పెట్టాలని సూచించారు. విగ్రహ ప్రతిష్ఠ మొదలుకొని నిమజ్జనం వరకు సంబంధిత ఆర్గనైజర్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. మండపాల వద్ద రెచ్చగొట్టే పోస్టర్లను బ్యానర్లను కరపత్రాలను అంటించకూడదన్నారు. సమావేశంలో కమిషనర్ పరిధిలోని సీఐ, ఎస్సైలు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న సీఐలు, ఎస్ఐలు

పోలీస్ యాక్ట్ -30 అమలు

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈనెల 1 నుంచి 30తేదీ వరకు పోలీస్ యాక్ట్ -30 అమలులో ఉంటుందని ఇన్‌చార్జి సీపీ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలూ, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. ఒకవేళ నిర్వహించాల్సి వస్తే అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతి లేకుండాపై కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

గ్రామీణ రైతులకు చేరువలో డీసీసీబీ సేవలు

- ఆర్డీసీ అభివృద్ధి సంస్థ చైర్మన్ తూంకుంట నర్సారెడ్డి
- జగదేవ్‌పూర్‌లో కోఆపరేటివ్ బ్యాంకు ప్రారంభం

జగదేవ్‌పూర్: గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు చేరువలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సేవలు అందించనున్నట్లు రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం జగదేవ్‌పూర్‌లో కో-ఆపరేటీవ్ బ్యాంకు నూతన శాఖను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు కో-ఆపరేటీవ్ బ్యాంకుకు వెళ్లాలంటే గజ్వేల్‌కు వెళ్లాల్సి వచ్చేదన్నారు. రైతులకు అందుబాటులో ఉండడానికి నూతన బ్యాంకులు ఏర్పాటు జరుగుతుందన్నారు. ఈ బ్యాంకుల ద్వారా రైతులకు విరివిగా రుణాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. పంట రుణాలతో పాటు వ్యాపార, విద్య కోసం రుణాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ 50 ఏళ్లలో ఉమ్మడి మెదక్ జిల్లాలో 22 బ్రాంచ్‌లు మాత్రమే ఉండగా ఈ ఒక్క సంవత్సరమే 15 బ్రాంచ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తక్కువ వడ్డీకే రుణాలు అందజేస్తున్నామని, సక్రమంగా రుణాలు చెల్లించిన వారికి ప్రభుత్వం 6 శాతం రెబిట్ చెల్లిస్తుందన్నారు. డిపాజిటర్లకు కూడా తమ బ్యాంకు అధిక వడ్డీ చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ సీఈవో శ్రీనివాస్, జడ్పీటీసీ రామచంద్రం, పీఏసీఎస్ నరేందర్‌రెడ్డి, సర్పంచ్ కరుణాకర్, ఎంపీటీసీలు బుద్ధ వెంకటయ్య, బాలేశం గౌడ్, కోటయ్య పీఏసీఎస్ వైస్‌చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు భూమయ్య, ఇంద్రసేనారెడ్డి, పోచమ్మ యాదవరెడ్డి, దర్శనం మల్లేశం, కిష్టయ్య, సర్పంచ్‌లు గణేశ్, సుధాకర్‌రెడ్డి, డీసీసీబీ జీఎంలు వెంకటేశం, సంపత్‌కుమార్, డీజీఎం శ్రీనివాస్, మేనేజర్ నాగ భూషణం, పీఏసీఎస్ సీఈవో రాములు, నాయకులు ఊడెం కృష్ణారెడ్డి, రవిందర్‌రెడ్డి, మునీర్, సుమన్, శ్రీనివాస్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, కనకయ్య, మల్లేశం, దయాకర్‌రెడ్డి, అమరరాము, ఆంజనేయులు, లక్ష్మణ్ తదితరులున్నారు. అనంతరం బ్యాంకులో రుణాలు పొందిన వారికి చెక్కులు అందజేయడంతో పాటు డిపాజిట్ చేసిన వారికి బాండ్‌లు అందజేశారు.



కోఆపరేటివ్ బ్యాంకు శాఖను ప్రారంభిస్తున్న ఆర్డీసీ చైర్మన్ నర్సారెడ్డి, డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

'వైద్య సేవల్లో నిర్లక్ష్యం తగదు'

సిద్దిపేట రూరల్ : పేదల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యసేవల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని సిద్దిపేట జిల్లా డీఎమ్‌హెచ్‌వో ప్రవీన్‌చందర్ హెచ్చరించారు. బుధవారం సిద్దిపేట మండలం చింతమడక పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన డాక్టర్ ప్రవీణ్ విధులకు హాజరుకాకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటికే డాక్టర్ కోసం వేచి చూస్తున్న రోగులకు తానే ఓపి చూసి వైద్యం అందించారు. 30 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందు అందజేశారు. ఈ పీహెచ్‌సీలో పూర్తి స్థాయి వైద్యున్ని నియమించాలని గ్రామస్థుల విజ్ఞపి మేరకు మంత్రి హరీశ్‌రావు సహకారంతో త్వరలోనే చింతమడకకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందించేందుకు డాక్టర్‌తో పాటు సిబ్బందిని నియమిస్తామన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఆయన వెంట పీహెచ్‌సీ సీఎచ్‌ఓ సూర్యప్రకాశ్ గౌడ్, పలువురు ఉన్నారు.



చింతమడకలో పీహెచ్‌సీలో ఓపీ చూస్తున్న డీఎమ్ అండ్‌హెచ్‌వో ప్రవీన్‌చందర్

పరిశ్రమల కాలుష్యంపై విచారణ

- బయటపడిన పరిశ్రమల డొల్లతనం
- వ్యర్థ జలాల అక్రమ నిల్వపై పీసీబీ ఆగ్రహం

హత్నూర: 'విజృంభిస్తున్న కాలుష్య భూతం' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి పీసీబీ అధికారులు స్పందించి క్షేత్రస్థాయి విచారణ చేశారు. బుధవారం హత్నూర మండలం గుండ్లమాచునూర్ గ్రామ శివారులోని హోనార్ ల్యాబ్, అరబిందో ఫార్మ, కోవాలెంట్ పరిశ్రమలను పీసీబీ జాయింట్ చీఫ్ రఘు సందర్శించారు. వాటిని ఆనుకుని ఉన్న నాలాను పరిశీలించారు. అదేవిధంగా పరిశ్రమల్లోని ఈటీపీ, ఎంఈ పాంట్లలో ఉత్పత్తయ్యే వ్యర్థ జలాలు, వాటి శుద్ధికి తీసుకుంటున్న చర్యలపై అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో హోనార్ పరిశ్రమలో నిల్వ ఉన్న వ్యర్థ జలాలను చూసి పరిశ్రమ ప్రతినిధులపై జేసీ అసహనం వ్యక్తం చేశారు. విషపూరిత వ్యర్థ జలాలను ట్రీట్‌మెంట్ ప్లాంటుకు పంపకుండా నిల్వ చేయడమే మిటంటూ నిలదీశారు. అక్కడి వ్యర్థ జలా లను సేకరించారు. నిబంధనలకు విరుద్ధంగా కాలుష్య జలాలను బయటకు వదిలితే కేసులు నమోదు చేస్తామనిహోనార్ పరిశ్రమలో సేకరించిన జలా లను ల్యాబ్‌కు పంపి వచ్చిన రిపోర్టు ఆధారంగా ఆ పరిశ్రమపై చర్యలు తీసుకుంటామన్నారు.

జేసీకి పరిశ్రమలపై స్థానికుల మొర

పరిశ్రమలు వదులుతున్న కాలుష్యంపై అధికారులు విచారణ చేస్తున్నారే కానీ చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు కొందరు రఘు దృష్టికి తీసుకొచ్చారు. గతంలో ఫిర్యాదు చేసినా నీటి నమూనాలు సేకరించి చేతులు దులుపుకున్నారని వివరించారు. ఫలితంగా పరిశ్రమల వ్యర్థాలను ఇష్టారాజ్యంగా వదులుతూ పరిసరాలను విషతుల్యం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇక అలాంటి జరగవని, గట్టి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. కాలుష్యాన్ని వదిలే పరిశ్రమలపై చర్యలు తీసుకోవడంలో ఉపేక్షించేది లేదని జాయింట్ చీఫ్ రఘు స్పష్టం చేశారు.



పంటలను పరిశీలిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

రైతులను పట్టించుకోని రాక్షస ప్రభుత్వం

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి

చిన్నకోడూరు : రైతుల పట్ల వివక్ష చూపుతూ టీఆర్‌ఎస్ రాక్షస ప్రభుత్వంగా మారిందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం చిన్నకోడూరు మండలం సికింద్లాపూర్ గ్రామాల్లో ఎండిన మొక్క పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు నాలుగో విడత రుణమాఫీ నిధులు ఇంకా రైతుల ఖాతాల్లో జమ కాలేదన్నారు. ఓ వైపు వర్షాలు లేక పంటలు ఎండుతున్నాయిని అయినా రైతులను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. పంట రుణాలు రీషెడ్యూల్ చేసి తిరిగి రైతులకు అదనంగా ఖాతాలు ఇవ్వాలన్నారు. ఆయన వెంట చిన్నకోడూరు మండల అధ్యక్షుడు మోసర్ల మధుసూధన్‌రెడ్డి, నంగునూరు మండలాధ్యక్షులు చెలికాని మల్లేశం, ఎల్పుల భరత్, టీఎన్ఎస్ఎఫ్ జాతీయ సభ్యులు తాటికొండ రమేశ్, చంద్రం, రైతు సంఘాల నాయకులు రఘుపతి రెడ్డి ఉన్నారు.

ఇకనుంచి పశువులకూ

బార్ కోడ్ నెంబర్లు

- ఉమ్మడి జిల్లాకు 10 వేల నెంబర్లు కేటాయింపు
- పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణాధికారి రాంజీ

జోగిపేట: మనుషులకు ఆధార్ నెంబర్ల మాదిరిగా పశువులకూ బార్ కోడ్‌నెంబర్లను కేటాయించనున్నట్లు సంగారెడ్డి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణాధికారి రాంజీ తెలిపారు. బుధవారం ఆయన జోగిపేటలోని పశువైద్యశాఖ కార్యాలయంలో బార్‌కోడ్ నెంబర్లపై గోపాల మిత్రలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 3.42 లక్షల పాడి పశువులున్నాయన్నారు. సంవత్సరానికి లక్ష చొప్పున మూడేళ్లలో వీటన్నింటికీ నెంబర్ల కేటాయింపు జరుపుతామన్నారు. ప్రస్తుతానికి ఉమ్మడి జిల్లాకు కలిపి 10 వేల నెంబర్లు కేటాయించారని, ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్టు కింద ఉమ్మడి జిల్లాలోని హత్నూర, నారాయణఖేడ్ మండలాలను ఎంపి చేశారని తెలిపారు. జిల్లాకు కేటాయించిన 10 వేల నెంబర్లను ఆ రెండు మండలాల్లోని పశువులకు కేటాయించి ఆన్‌లైన్ చేస్తామన్నారు. ఒక పశువుకు ఒక నెంబరును కేటాయిస్తామని పేర్కొన్నారు. ఆధార్ కార్డు మాదిరిగా పశువు యజమాని పేరు, చిరునామా, అతడి ఫోన్ నెంబరు, పశువు వివరాలు, దాని ఆరోగ్య పరిస్థితి, వయస్సు, రంగు, తదితర విషయాలను ఆనెంబరుతో అనుసంధానించి కార్డును తయారు చేస్తామన్నారు. ఈ నెంబరుతో సదరు వివరాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయనున్నట్లు వివరించారు. నెంబరు కేటాయించిన పశువు ఒకవేళ చనిపోతే, ఆ నెంబరు శాశ్వతంగా రద్దయిపోతుందన్నారు. ఆనెంబరును మరో పశువుకు కేటాయించే సమస్యే ఉత్పన్నం కాదన్నారు. ఒకవేళ సదరు పశువును ఇతరులకు అమ్మితే, యజమాని పేరు, అడ్రస్, ఫోన్ నెంబర్ మాత్రమే మారుతాయి తప్ప పశువు నెంబర్ మారదన్నారు. నెంబర్ కేటాయింపు వల్ల పశువు యజమానికి బోలెడన్ని లాభాలుంటాయన్నారు. ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయడం వల్ల సదరు పశువు ఆరోగ్య సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఫోన్ నెంబర్ ద్వారా దాని యజమానికి పశువైద్యశాఖ సిబ్బంది, ముఖ్యంగా గోపాల మిత్రలు తెలియజేస్తారన్నారు. సమావేశంలో పశువైద్యాధికారి బక్కయ్య, గోపాల మిత్రలు అర్జునయ్య, కే.ఆర్. ప్రభు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాంజీ

రిపేర్ ఆగింది!

- ట్రాన్స్‌ఫార్మర్ సెంటర్లలో మొదలైన సమ్మె
- పనులకు దూరంగా కార్మికులు
- తమను రెగ్యులర్ చేయాలని నిరసనలు
- షెడ్లలోనే నిలిచిన 240 ట్రాన్స్‌ఫార్మర్లు
- ఖరీఫ్‌లో ఇబ్బందులు తలెత్తే అవకాశం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట: నిరంతర విద్యుత్ సరఫరాకు కొత్త సమస్య వచ్చిపడింది. లో-వోల్టేజీ సమస్యను అధిగమించేందుకు వినియోగిస్తున్న ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరింగ్ సెంటర్‌లో సమ్మె మొదలైంది. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులతో సమానంగా తమనూ రెగ్యులర్ చేయాలనే డిమాండ్‌తో ఈనెల ఒకటో నుంచి నిరసన ప్రారంభించారు. ఫలితంగా ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్‌కు బ్రేక్ పడింది.


జిల్లాలో ఎనిమిది ట్రాన్స్‌ఫార్మర్ సెంటర్లు

సిద్దిపేట జిల్లాలో ఎనిమిది ట్రాన్స్‌ఫార్మర్ సెంటర్లు ఉన్నాయి. సిద్దిపేట, హుస్నాబాద్, తుక్కాపూర్, గజ్వేల్, బెజ్జంకిలో రెండు, ముస్త్యాలలో రెండు షెడ్లు ఉన్నాయి. ట్రాన్స్‌కోకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్లను ఈ షెడ్లలో మరమ్మతులు చేస్తారు.

ఒక్కో షెడ్డులో సుమారు 8 నుంచి 10 మంది కార్మికులు పనిచేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా వీరి సంఖ్య 70 వరకు ఉంది. కాగా వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లే ఎక్కువగా మరమ్మతులకు గురవుతుంటాయి. ట్రాన్స్‌ఫార్మర్ల గురించి రైతులు ఆయాశాఖల అధికారులకు తెలిపిన నేపథ్యంలో వారు ఈ షెడ్లకు తరలించాలని సూచిస్తారు. ఈ షెడ్ల కాంట్రాక్టర్‌కు విద్యుత్ అధికారులు డబ్బులు చెల్లిస్తారు. కాంట్రాక్టర్ ఆధీనంలో ఏళ్ల తరబడిగా ట్రాన్స్‌ఫార్మర్ సెంటర్లలో కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి ప్రతినెలా రూ.8వేల నుంచి రూ.10వేల వరకు వేతనం అందుతున్నది. మరమ్మతులకు గురైన ట్రాన్స్‌ఫార్మర్లనువెంటనే రిపేరు చేసి పంపించి విద్యుత్ సరఫరాకు సహకరించడంలో వీరిది కీలక పాత్ర.

240 ట్రాన్స్‌ఫార్మర్లకు మోక్షం లేదు

తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని ఎనిమిది ట్రాన్స్‌ఫార్మర్ కేంద్రాల్లోని కార్మికులు ఆగస్టు ఒకటో తేదీ నుంచి సమ్మె బాట పట్టారు. వీరు పనులకు దూరంగా ఉండటంతో మరమ్మతులు చేయాల్సిన ట్రాన్స్‌ఫార్మర్‌ల పనులు పెండింగ్‌లో పడ్డాయి. సిద్దిపేటలో 60, తుక్కాపూర్‌లో 70, గజ్వేల్‌లో 30, ముస్త్యాల-1,2లో 40, హుస్నాబాద్‌లో 15, బెజ్జంకి-1,2 లో 25 ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ కావడంతో 24 గంటల నిరంతరాయ విద్యుత్ సరఫరా అవుతుండటంతో ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక లోడు పడుతున్నది. ఈ క్రమంలో వైండింగ్ విఫలమై ఎక్కువ సంఖ్యలో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. వీటిని మరమ్మతు చేసి ఎప్పటికప్పుడు వ్యవసాయానికి అందించడంతో ఇప్పటివరకూ ఇబ్బందులు తలెత్తలేదు. ఇప్పుడు కార్మికులు సమ్మెకు దిగడంతో ట్రాన్స్‌ఫార్మర్లు షెడ్లలోనే వెక్కిరిస్తున్నాయి.



సిద్దిపేటలోని ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ సెంటర్

22 ఏళ్లుగా పనిచేస్తున్నా

- నర్సింలు, అసెంబ్లర్



మాది బక్రిచెప్యాల. నేను 22 ఏళ్లుగా ట్రాన్స్‌ఫార్మర్ రిపేరింగ్ సెంటర్‌లో పనిచేస్తున్నాను. నా సగం జీవితం ఇక్కడే గడిచింది. మా ఉద్యోగాన్ని రెగ్యులర్ చేస్తారని ఆనాటి నుంచి అంటుంటే వేరే అవకాశాలు వచ్చినా ఇక్కడే పనిచేస్తున్నాను. మా తర్వాత వచ్చినవాళ్లను రెగ్యులర్ చేసి మమ్మల్ని మాత్రం మర్చిపోయారు. అందుకే సమ్మె చేపట్టాం.

రెగ్యులర్ చేయాలని సీఎం చెప్పారు

కొన్నె సంజీవ్, సూపర్‌వైజర్



రెండేళ్ల నుంచి సబ్‌స్టేషన్లలో పని చేస్తున్న వాళ్లను రెగ్యులర్ చేశారు. 20ఏళ్ల నుంచి పనిచేస్తున్న మమ్మల్ని మాత్రం రెగ్యులర్ చేయలేదు. మా సమస్య సీఎం కేసీఆర్‌కు మొత్తం తెలుసు. కాని కొందరు అధికారులు మా డిమాండ్లను పక్కనబెడుతున్నారు. కాంట్రాక్టు వాళ్లను, కాంట్రాక్టర్ల కింద పనిచేసేవాళ్లనూ రెగ్యులర్ చేసినప్పుడు మమ్మల్నెందుకు పక్కనబెట్టారో చెప్పాలి.

ఉద్యోగభద్రత కల్పించాలి

జమీర్‌హుస్సేన్, ట్రాన్స్‌ఫార్మర్ సెంటర్ వైండర్



ట్రాన్స్‌ఫార్మర్ సెంటర్లలో పని చేసే వాళ్లందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి. 1998లో నాన్‌టెక్నికల్ పోస్టులకు మా ఎస్‌పీఎం కార్మికులను తీసుకున్నారు. అదేవిధంగా మమ్మల్ని తీసుకోవాలి. ఇపిఎఫ్, ఇఎస్ఐలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరినీ రెగ్యులరైజ్ చేయాలి. మా డిమాండ్లు నెరవేర్చాలి.

దర్జాగా..కబ్జా

- బడాబాబుల చేతుల్లో సర్కారు భూములు
- ప్రజావసరాలకు అందని భూములు
- గుర్తింపులో అధికారుల నిర్లక్ష్యం


గజ్వేల్‌అర్బన్: ప్రభుత్వ భూముల కబ్జా దర్జాగా సాగుతోంది. ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న జిల్లా స్థాయి అధికారులే కబ్జాలకు పాల్పడుతున్నారు. కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌లోనే ఈ కబ్జాల బాగోతానికి తెరదించడంలో రెవెన్యూ యంత్రాంగం అలసత్వం వహిస్తోంది.

నియోజకవర్గ కేంద్రంలోని ముట్రాజ్‌పల్లిలో గత కొన్నేళ్లుగా ప్రభుత్వ భూమి పరాధీనంలో ఉన్నా గుర్తించడంలో అధికార యంత్రాంగం విఫలమైంది. ఓ వైపు బస్టాండ్, మరోవైపు పత్తి మార్కెట్ నిర్మాణానికి అధికారులు కొన్ని నెలలుగా ప్రభుత్వ, ప్రైవేట్ భూములు వెతుకుతున్నా ఎక్కడా దొరకడం లేదు. కారణం ఏదైనా 'పెద్దల' చేతిలోని ప్రభుత్వ భూములను వెలికితీయడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారనే ఆరోపణలూ వినిపిస్తున్నాయి.

గజ్వేల్ మండలం ముట్రాజ్‌పల్లి రెవెన్యూ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 152లో 12 గుంటల భూమి, సర్వేనెంబర్ 155లో ఎకరం రెండు గుంటల భూమి 1954-55 పహణీ ప్రకారం పోరంబోకుగా ఉంది. అప్పటి నుంచి 1973-74 వరకు పోరంబోకుగా ఉన్న భూమి అనంతరం ప్రైవేటు భూమిగా మారిపోవడంతో పాటు భూమి అనుభవదారుకాలంలోకి సైతం కబ్జాదారు పేరు వచ్చి చేరింది. ప్రభుత్వ భూమిలో ఎలాంటి సర్టిఫికెట్లు లేకుండానే బాధ్యత గల అధికారిగా ఉన్న వ్యక్తే యథేచ్ఛగా అనుభవిస్తున్నారు. దాదాపు 50 ఏళ్లుగా కబ్జాలో ఉన్న ఈ భూమిని పెద్దల చెర నుంచి విడిపిస్తే ప్రజావసరాల నిమిత్తం వినియోగించు కోవచ్చు. కానీ అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తుండంతో అక్రమార్కులకు వంత పాడుతున్నారని ప్రజలు భావిస్తున్నారు.

గజ్వేల్‌లో ఎక్కడా దొరకని ప్రభుత్వ భూమి

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ నగరపంచాయతీలో ఎక్కడా ప్రభుత్వ భూమి కనిపించడం లేదు. ప్రజావసరాల నిమిత్తం అవసరమైన ప్రభుత్వ భూమి లేక అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయి. నగరపంచాయతీలో డంపింగ్‌యార్డు నిర్మాణ నిమిత్తం పలు రెవెన్యూ గ్రామాలైన ప్రజ్ఞాపూర్, గజ్వేల్, ముట్రాజ్‌పల్లి, సంగాపూర్, క్యాసారంలో ప్రభుత్వ భూమి కోసం అధికారులు పహాణీలను తూర్పారా పట్టారు. ఎక్కడా అనువైన స్థలం లభించకపోవడంతో చివరికి చేసేదేమీ లేక మండల పరిధిలోని శ్రీగిరిపల్లి గ్రామపంచాయతీ శివార్లలో భూమిని కేటాయించారు. అంతేకాకుండా నగర పంచాయతీ పరిధిలో ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన పత్తి మార్కెట్, వధశాలకు అవసరమైన భూమి నిమిత్తం కొన్నేళ్లుగా అధికారులు వెతుకున్నారు. ఎక్కడా అనువైన స్థలం లభించకపోవడంతో ఇంకా భూమిని వెతుకుతున్నారు. ఇలా ప్రభుత్వ భూమి అధికారుల నిర్లక్ష్యం వలన బడాబాబుల చేతుల్లోకి వెళ్తే ప్రజావసరాల నిమిత్తం భూమి ఎక్కడ లభిస్తుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని బడాబాబుల చేతుల్లోంచి తమ ఆధీనంలోకి తీసుకుని ప్రజావసరాల నిమిత్తం వినియోగించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



0.0000	1.0200	పట్టా	0.00	మెట్ట	వర్షము	0.0000	129	పాములపర్తి గోవర్ధన్ రెడ్డి (నరసింహా రెడ్డి)
0.0000	0.3800	పట్టా	0.00	మాగాణి	చెరువు	0.0000	129	పాములపర్తి గోవర్ధన్ రెడ్డి (నరసింహా రెడ్డి)
0.0000	1.3600	పట్టా	1.31	మాగాణి	చెరువు	1.3600	129	పాములపర్తి గోవర్ధన్ రెడ్డి (నరసింహా రెడ్డి)
0.0000	0.1200	పట్టా	0.00	మెట్ట	వర్షము	0.0000	129	పాములపర్తి గోవర్ధన్ రెడ్డి (నరసింహా

ప్రస్తుతం కబ్జాదారు పేరుతో మారిన ప్రభుత్వ భూమి

భూమి విలువ దాదాపు రూ. కోటికి పైనే

ప్రభుత్వాధికారిగా పనిచేస్తున్న వ్యక్తి ఆధీనంలో ఉన్న సర్వేనెంబర్ 152, 155లో గల భూమి విలువ బహిరంగ మార్కెట్ ప్రకారం దాదాపు రూ.కోటికి పైగానే ఉందని అంచనా. పట్టణానికి చేరువగా ఉండడంతో పాటు నగరపంచాయతీ పరిధిలోని కమర్షియల్ కాలనీగా గుర్తింపు పొందిన లక్ష్మిప్రసన్న నగర్ కాలనీ పరిధిలోనే స్థలం ఉండటంతో భారీగానే ధర పలుకుతుంది.

సినిమాలు

సిద్దిపేట

బాలాజీ	గౌతమ్‌నంద
సీతారామాంజనేయ	ఫిదా
శ్రీనివాస	వాసుకి
వెంకటేశ్వర	నిన్నుకోరి

దుబ్బాక

శ్రీనివాస	గౌతమ్‌నంద

చేర్యాల

బాలాజీ	గౌతమ్‌నంద



ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికే రాద్ధాంతం

• చేర్యాల ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీధర్

చేర్యాల: ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు లేనిపోని రాద్ధాంతాలు చేస్తున్నాయని ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, పార్టీ సమాచార అధికార ప్రతినిధి పుర్మ ఆగంరెడ్డి అన్నారు. బుధవారం చేర్యాలలో పట్టణాధ్యక్షుడు నాగేశ్వర్‌రావుతో కలిసి వారు మాట్లాడారు. నేరేళ్ల ఘటనపై కుల రాజకీయం చేస్తున్న కాంగ్రెస్‌కు దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. గో సంరక్షణ పేరుతో దళితులు, ముస్లింలపై దాడులు జరుపుతున్నా ప్రతిపక్షాలు స్పందించకపోవడం తగదన్నారు. సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నర్ర అయిలయ్య, నాయకులు కర్రోల్ల ఎలీషా, అవుశర్ల యాదయ్య, తాడెం కృష్ణమూర్తి, తడక లింగం, ఎర్రోల్ల రామచంద్రం, బండి సుదర్శనం, కందుల చెన్నపురెడ్డి, సుద్దాల లక్ష్మణ్, పాల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

• ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి లింగంపల్లి శ్రీనివాస్



రిలే దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు

చేర్యాల టౌన్: ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని, దీనికి రాజకీయ పార్టీలన్నీ అండగా నిలవాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి లింగంపల్లి శ్రీనివాస్ కోరారు. వర్గీకరణ విషయంలో లోకూర్, రాంచందర్‌రాజు, ఉషా మెహ్రా కమిషన్లు అనుకూలంగా నివేదికనందించినా పాలకులు పట్టించుకోకపోవడం తగదన్నారు. చేర్యాలలో ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన రిలే దీక్షలు బుధవారం నాటికి ఐదో రోజుకు చేరుకున్నాయి. దీక్షలో గడిపె బాలనర్సయ్య, గదరాజు లింగం, దుంపల యాదగిరి, ఎలుముల కనకయ్య, గంపల యాదగిరి, కర్రోల్ల నవజీవన్ కూర్చున్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో విస్తార్ యోజన



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీజేవైఎం నాయకులు

చేర్యాల: పండిత్ దీన్‌దయాల్ శతాబ్ధి ఉత్సవాల సందర్భంగా బుధవారం కొమురవెల్లి మండల కేంద్రంలో విస్తార్ యోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేవైఎం మండలాధ్యక్షుడు పచ్చిమడ్ల స్వామి ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాలో ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు దండ్యాల వెంకట్‌రెడ్డి, మొగుళ్ల ప్రశాంత్, నరేశ్, బాల్‌రాజు, శ్రీనివాస్, అజయ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' నిర్మాణాలను వేగవంతం చేయాలి

• ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి

దుబ్బాక: డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి కాంట్రాక్టర్లకు సూచించారు. దుబ్బాకలో చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే పరిశీలించి మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపే నిర్మాణం పూర్తిచేయాలన్నారు. కాగా, నియోజకవర్గంలో దసరాలోగా ఇళ్ల నిర్మాణం పూర్తిచేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నీలకంఠ శ్మశాన వాటిక నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు సత్యనందం, నరేష్, శ్రీనివాస్, రాయినీ అంబదాస్, గ్రామస్థులు తదితరులున్నారు.



ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

దళితులను వంచిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం

• డీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సయ్యపంతులు

చేర్యాల: టీఆర్ఎస్ ప్రభుత్వం దళితులను వంచిస్తున్నదని డీసీసీ ప్రధాన కార్యదర్శి వకుళాభరణం నర్సయ్యపంతులు విమర్శించారు. బుధవారం చేర్యాలలో పార్టీ మండలాధ్యక్షుడు రవితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ వస్తే దళితుడినే సీఎం చేస్తానన్న కేసీఆర్ తానే సీఎంగా పగ్గాలు చేపట్టి దళితుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. మూడెకరాల భూమి ఊసే ఎత్తడంలేదన్నారు. తెలంగాణ వ్యతిరేకయిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి తన ఆస్తులు కాపాడుకునేందుకు ఎమ్మెల్సీ పదవి పొంది, దళితులను కించపరిచేలా మాట్లాడడం తగదన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాజీ స్పీకర్ మీరాకుమార్‌పై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. నేరేళ్ల దళితులకు జరిగిన అన్యాయంపై నిలదీసేందుకు చేసిన కాంగ్రెస్ పోరాటాన్ని అధికారపార్టీ వక్రీకరించడం తగదన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ నర్సింహులు, ఎక్బాల్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి లింగం, ఎన్ఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, నాయకులు శ్రీనివాస్, జనార్ధన్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నర్సయ్యపంతులు

సకాలంలో బస్సులను నడపాలని ధర్నా

దుబ్బాక: సరైన సమయంలో బస్సులను నడపాలని డిమాండ్‌చేస్తూ బుధవారం దుబ్బాక మండలం తిమ్మాపూర్ పెద్దగుండవెళ్లి కమాన్ వద్ద విద్యార్థులు రాస్తారోకో చేశారు. ఆర్టీసీ అధికారులు సకాలంలో బస్సులను ఏర్పాటుచేయకపోవడంతో తరగతి గదులను నష్టపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులను సరైనా సమయానికి నడపాలని గతంలో అధికారులకు వినతిపత్రాలనందించిన ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సరైన సమయానికి ఉదయం, సాయంత్రం బస్సులను ఏర్పాటుచేయాలని కోరారు. విషయం తెలుసుకున్న దుబ్బాక పోలీసులు అక్కడికి చేరుకుని ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని విద్యార్థులకు హామీనివ్వడంతో రాస్తారోకోను విరమించారు.



కమాన్ వద్ద రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

తాడూరులో ఎండిన మొక్కల తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

చేర్యాల: హరితహారంలో భాగంగా చేర్యాల మండలంలోని తాడూరు గ్రామంలో నాటిన పలు మొక్కలు ఎండిపోవడంపై ఇటీవల ఆంధ్రజ్యోతిలో 'మొక్కలపై నిర్లక్ష్యం' శీర్షికన ప్రచురితమైన కథనానికి చేర్యాల మండలాధికారులు స్పందించారు. చేర్యాల ఇన్‌చార్జి ఎంపీడీవో రాంప్రసాద్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఎండిన మొక్కలను తొలగించి తిరిగి స్వయంగా మొక్కలు నాటారు. ట్యాంకర్లతో రోజుకు రెండుసార్లు నీటిని పట్టాలని సిబ్బందికి సూచించారు.

దుబ్బాకలో మొక్కలను నాటిన టీజీవీపీ నాయకులు

దుబ్బాక: మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలని టీజీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చరణ్ కోరారు. హరితహారంలో భాగంగా బుధవారం దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీజీవీపీ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులతో కలిసి ఆయన మొక్కలను నాటారు. కార్యక్రమంలో లెక్చరర్లు, పోలీసులు ప్రమోద్, రాజలింగం, విక్కి, రాజేష్, రాజు, చందు, రమేష్, మహేష్, స్వామి, రాకేష్, సాయి, శ్రీకాంత్ పాల్గొన్నారు.





తాడూరులో మొక్కకు నీరుపోస్తున్న రాంప్రసాద్, దుబ్బాకలో మొక్కలను నాటుతున్న నాయకులు, పోలీసులు

ప్రభుత్వ కళాశాలలో ట్రీ గార్డుల మాయం?

మిరుదొడ్డి: మిరుదొడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ట్రీ గార్డుల మాయం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. మండలాధికారులు ప్రభుత్వ కళాశాలలో హరితహారంలో నాటే మొక్కలతోపాటు ట్రీ గార్డులను కళాశాలలో పెట్టారు. అయితే కళాశాలకు చెందిన ఓ అధికారి తన వాహనంలో ట్రీగార్డులను తీసుకుని వెళ్లినట్లు బయటకు పొక్కడంతో, వెంటనే అప్రమత్తమైన ఆ అధికారి సెలవురోజు అయినా రాత్రి వేళలో గుట్టు చప్పుడు కాకుండా కళాశాలలోకి తెచ్చిపెట్టినట్లు సమాచారం.

జోనల్ విధానాన్ని కొనసాగించాలి

• టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి

చేర్యాల: ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలుపై నెలకొన్న న్యాయపరమైన చిక్కులు తొలగిస్తూ ప్రభుత్వం వెంటనే జోనల్ విధానాన్ని అమలు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి కోరారు. బుధవారం వికాస్ గ్రామర్ స్కూల్ ఆవరణలో ఆయన మాట్లాడారు. పిల్లలు లేరన్న సాకుతో పాఠశాలలను మూసివేయాలన్న ఆలోచన విరమించుకోవాలన్నారు. అనంతరం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి మాట్లాడారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం, వెంకటరమణల పరిశీలనలో మండల కమిటీ అధ్యక్షుడిగా దామోదర్, ప్రధాన కార్యదర్శిగా బి.చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులుగా కె.గోవింద రాజు, ఎం.పద్మ, కార్యదర్శులుగా బి.నరహరి, టి.వాణిశ్రీ, కె.సంతోశ్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కౌన్సిలర్లుగా కె.రాంరెడ్డి, పి.వెంకటరమణ, కె.రాంకిషన్ ఆడిట్ కమిటీ సభ్యులుగా పి.కొండల్‌రెడ్డి, ఎం.కుమారస్వామిలను ఎన్నికయ్యారు.

ముస్త్యాలలో 5 నుంచి ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు

చేర్యాల: ముస్త్యాలలోని వేణుగోపాలస్వామి ఆలయంలో 5 నుంచి 7 వరకు ధ్వజ స్తంభ శిఖర ప్రతిష్ఠ వేడుకలు నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. ఎన్నో సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన ధ్వజ స్తంభం శిథిలమైపోవడంతో గ్రామస్థుల నుంచి విరాళాలు సేకరించి పునఃప్రతిష్ఠ చేస్తున్నామన్నారు. మూడు రోజులపాటు సాగే వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు.

ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

తొగుట: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత గాడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా తొగుటలో బుధవారం జీఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

'ఎంఈవోలను నియమించాలి'

మెదక్ అర్బన్: మెదక్, హవేళీఘణపూర్ మండలాలకు ఎంఈవోలను నియమించాలని జిల్లా విద్యాశాఖాధికారి సరోజినీదేవికి జిల్లా పీఆర్టీయూ నేతలు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ జిల్లాప్రధానకార్యదర్శి మహేష్ మాట్లాడుతూ మండల విద్యాధికారులు లేనందున పీఆర్సీ, ఏరియర్స్ బిల్లులు, ఉపాధ్యాయ వేతన, మధ్యాహ్న భోజన బిల్లులు నిలిచిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సెలవులో ఉన్న ఉపాధ్యాయులు విధుల్లో చేరాలన్నా కష్టంగా ఉందన్నారు. వెంటనే పై మండలాలకు మండల విద్యాధికారులను నియమించాలని తెలిపారు. కార్యక్రమంలో కృష్ణకాంత్, శ్రీహరి పాల్గొన్నారు.

❖ ఆంధ్రజ్యోతికి ఫోన్ చేయండి
◆ ప్రకటనలు ఇచ్చేందుకు.. 9985410904, 7386571292
◆ దినపత్రిక చందాదారుడిగా చేరేందుకు.. 9985425475
◆ మీ ప్రాంత సమస్యలను మాకు చెప్పేందుకు.. 9985411090

హరితహారాన్ని ఉద్యమంలా చేపట్టండి

● మునిసిపల్ చైర్మన్ రాజనర్సు

సిద్దిపేట టౌన్: హరితహారాన్ని ఉద్యమంలా చేపట్టాలని మునిసిపల్ చైర్మన్ రాజనర్సు పిలుపునిచ్చారు. బుధవారం 33వ వార్డులో హరితహారంలో భాగంగా ఆయన మొక్కలను నాటి మాట్లాడారు. హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై నాటిన ప్రతి మొక్కనూ కాపాడాలన్నారు. హరితహారంలో అధిక సంఖ్యలో మొక్కలను నాటాలన్నారు. మొక్కల పెంపకంతోనే సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారన్నారు. వార్డులో అధిక సంఖ్యలో మొక్కలను నాటుతున్నట్లు కౌన్సిలర్ మోయిజ్ చెప్పారు. కార్యక్రమంలో వార్డు నాయకులు శ్రీనివాస్, పర్వర్, జాకీర్, మక్బుల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


ట్రీగార్డును ఏర్పాటుచేస్తున్న రాజనర్సు, మోయిజ్

హరితహారంపై నిర్లక్ష్యం వద్దు

నంగునూరు: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారంలో ఉపాధి హామీ సిబ్బంది నిర్లక్ష్యంవహించకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నంగునూరు ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి కోరారు. బుధవారం నంగునూరు ఎంపీడీవో కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బందికి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక్క మొక్క ఎండినా ఈజీఎస్ సిబ్బందే బాధ్యత వహించాలన్నారు. గొర్రెల, గేదెల షెడ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, ఎంపీడీవో నాగేశ్వర్‌రావు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ట్యాంక్ నిర్మాణానికి రూ.10వేల విరాళం


హెచ్‌ఎంకు చెక్కును అందజేస్తున్న ఎంఈవో దేశిరెడ్డి

నంగునూరు: నంగునూరు మండలం పాలమాకుల పాఠశాలకు వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం దాత రఘుపతి జ్ఞాపకార్థం అతని మనుమడు సుధీర్‌రెడ్డి రూ.10 వేల చెక్కును ఎంఈవో దేశిరెడ్డి ద్వారా హెచ్‌ఎం అంజిరెడ్డికి అందించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డిని జడ్పీ వైస్ చైర్మన్ సారయ్య, సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ శివశంకర్, ఉపాధ్యాయులు అభినందించారు.

గెజిటెడ్ హెచ్‌ఎంల అక్రమ బదిలీలు రద్దు చేయాలి

● ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

సిద్దిపేట అర్బన్: సచివాలయం నుంచి జరిగిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల అక్రమ బదిలీలను రద్దు చేయాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు లేఖ రాసినట్లు ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ బుధవారం తెలిపారు. నారాయణఖేడ్ నుంచి ఒక గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు సచివాలయం నుంచి వెలువడిన ఉత్తర్వుల ప్రకారం సిద్దిపేటలోని ఓ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చాడన్నారు. ఇలాంటి అక్రమ బదిలీలను అడ్డుకోవాలని లేఖలో సీఎం కేసీఆర్‌ను కోరినట్లు తెలిపారు.

సిద్దిపేటను మరింత శుభ్రంగా తీర్చిదిద్దుదాం

● మాంసాహార వ్యాపారుల సమీక్షలో మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, ఏఎంసీ చైర్మన్ వెంకట్‌రెడ్డి

సిద్దిపేట కల్చరల్: సిద్దిపేట పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు వ్యాపారులు సహకరించాలని సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, ఏఎంసీ చైర్మన్ వేముల వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం మాంసాహార వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సిద్దిపేట పట్టణంలోని మాంసాహార విక్రయ కేంద్రాలన్నింటినీ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌లోకి మార్చు చేయాలని వ్యాపారులకు సూచించారు. మాంసాహార వ్యాపారులకు ఎమైనా ఇబ్బందులెదురైతే మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. వ్యాపారులకు కేటాయించే స్టాల్స్ కూడా విక్రయదారులకు అనుకూలంగా నిర్మిస్తామని తెలిపారు. మాంసాహార దుకాణాలను ఇక్కడికి తరలించడంతో పట్టణం మరింత అందంగా కనిపిస్తుందని వారన్నారు. నూతనంగా నిర్మించే వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌లోనే తమ వ్యాపారాలు కొనసాగిస్తామని పలువురు మాంసాహార వ్యాపారులు తెలిపారు. ఈ సమావేశంలో కార్యదర్శి శ్రీనివాస్, గ్యాదరి పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, హరీశ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం


చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు, అధికారులు

చిన్నకోడూరు: విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడాన్ని హర్షిస్తూ గుర్రాలగొంది సబ్‌స్టేషన్‌లో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల చిత్రపటాలకు బుధవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, విద్యుత్ ఏఈ బాలకిషన్, ఎంపీటీసీ మల్లేశం, లైన్ ఇన్‌స్పెక్టర్లు, జూనియర్ లైన్‌మెన్లు పాల్గొన్నారు.

'గెస్ట్‌హౌజ్'లో ఫారెస్టు రేంజ్ కార్యాలయం?

తూప్రాన్: పట్టణంలోని అటవీశాఖ అతిథి గృహంలో ఫారెస్టు రేంజ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు అటవీశాఖ అధికారులు ప్రయత్నాలు చేపట్టి, మరమ్మతులు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాల పునర్విభజనలో మెదక్ జిల్లాలో రెవెన్యూ డివిజన్‌గా తూప్రాన్‌ను ఏర్పాటు చేశారు. డివిజన్ కేంద్రానికి కొత్తగా మంజూరైన రేంజ్ కార్యాలయాన్ని గతయేడాది ఫిబ్రవరి వరకు నిర్వహించారు. అద్దె అలవెన్సులు మంజూరు కాకపోవడంతో తూప్రాన్‌లోని కార్యాలయం ఎత్తివేశారు. ప్రస్తుతం రామాయంపేట నుంచి పాలన కొనసాగిస్తున్నారు. తూప్రాన్‌లో రేంజ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అధికారుల నుంచి వత్తిడి రావడంతో మనోహరాబాద్‌లోని ఫారెస్టు అతిథి గృహంలో రేంజ్ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు నిశ్చయించారు. మనోహరాబాద్‌లోని ఫారెస్టు స్థలంలో 1991 ఆగస్టు 12న అప్పటి అటవీశాఖ మంత్రి చంద్రశేఖర్ ప్రారంభించారు. అయితే, కొన్నేళ్లకే ఆ అతిథి గృహాన్ని నక్సలైట్లు పేల్చివేశారు. అప్పటి నుంచి ఆ అతిథి గృహం వృథగా ఉంది. ప్రస్తుతం ఆ భవనానికి మరమ్మతులు చేసి తూప్రాన్ ఫారెస్టు రేంజ్ కార్యాలయంగా వాడుకోడానికి నిశ్చయించారు. కొద్దిరోజుల్లోనే మరమ్మతులు పూర్తి చేసి రేంజ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారు.


మనోహరాబాద్‌లోని ఫారెస్టు గెస్టు హౌజ్

గిడ్డంగులను వాడుకలోకి తీసుకురావాలి

● ప్రభుత్వాన్ని కోరిన కాంగ్రెస్ నాయకులు

నంగునూరు: రైతు ధాన్య సేకరణలో భాగంగా ఏర్పాటు చేసిన గిడ్డంగులను వాడుకలోకి తీసుకురావాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు, నంగునూరు సర్పంచ్ దేవులపల్లి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేలాది రూపాయలతో నంగునూరు శివారులో నిర్మించిన పౌరసరఫరాల గిడ్డంగులను ఆయన బుధవారం పరిశీలించి మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసి నిల్వ ఉంచేందుకు మండలానికొక గిడ్డంగి ఏర్పాటు చేసిందన్నారు. గోదాంల నిర్మాణం పూర్తయి మూడేళ్లు అవుతున్నా టీఆర్ఎస్ ప్రభుత్వం వినియోగంలోకి తేవడం లేదన్నారు. ఇప్పటికైనా పౌరసరఫరాల అధికారులు స్పందించి వినియోగంలోకి తేవాలన్నారు. ఆయనవెంట శ్రీనివాస్, యాదగిరి, నరేందర్, నాగరాజు, రాజు, హరిప్రసాద్, సిద్దు, జంగిటి శ్రీను తదితరులున్నారు.


నంగునూరులోని గిడ్డంగిని పరిశీలిస్తున్న నాయకులు

కూలీలకు హరితహారంపై అవగాహన

● సూచనలిచ్చిన ఎంపీడీవో సమ్మిరెడ్డి


ఉపాధి కూలీలకు సూచనలిస్తున్న ఎంపీడీవో సమ్మిరెడ్డి

సిద్దిపేట అర్బన్: సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామ పరిధిలోని బట్టరామన్నపల్లిలో హరితహారంలో మొక్కలను నాటే విధానాన్ని, వాటికి ట్రీగార్డుల ఏర్పాటు, మొక్కలను ఎలా సంరక్షించుకోవాలనే అంశాలపై ఉపాధి కూలీలకు బుధవారం ఎంపీడీవో సమ్మిరెడ్డి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు ఎల్లయ్య, పిట్ల శ్రీను, ఉపాధి సీడీలు శంకర్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

● ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బాబు

సిద్దిపేట టౌన్: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి పెద్దమాతరి బాబు కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరవధిక దీక్షలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాత్సారం చేయడం తగదన్నారు. బీజేపీ వర్గీకరణకు అనుకూలమని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిందన్నారు. మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు జెర్రిపోతుల లత మాట్లాడుతూ, వర్గీకరణకు ఉషామెహ్రా కమిషన్ అనుకూలమని చెప్పినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. వెంటనే వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఆమోదింపజేయాలన్నారు. కార్యక్రమంలో రోమాల బాబు, లింగంపల్లి శ్రీనివాస్, అశోక్, బుర్గపల్లి గ్రామ కమిటీ నాయకులు కనకయ్య, విజయ్‌కుమార్, సందెల మహేశ్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.


దీక్షలో కూర్చున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఏఎన్ఎంకు 'ఉత్తమ సేవా' అవార్డు

వెల్దుర్తి: మండలంలోని కొప్పులపల్లి గ్రామంలో ఎన్‌పీహెచ్‌గా వైద్య సేవలు అందిస్తున్న సరళకు జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి ఉత్తమ సేవా అవార్డును అందజేశారు. వెల్దుర్తి మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న సరళ కొప్పులపల్లి ఏఎన్ఎంగా అంకితభావంతో పనిచేయడమే కాకుండా రోగులకు సకాలంలో వైద్యసేవలు, పిల్లలకు మెరుగైన వైద్యం అందించినందుకు గానూ ఆమెకు ఉత్తమ సేవా అవార్డును అందజేశారు. సరళకు ఉత్తమ అవార్డు రావడంపై వెల్దుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

హుస్నాబాద్ సినిమాలు

వెంకటేశ్వర - గౌతమ్‌నంద
వెంకటేశ్వర కళామందిర్ - మాయామాల్

పొన్నం దీక్షకు ముందే మెడికల్ కాలేజీకి జీవో ఇవ్వాలి

డీసీసీ అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి

హుస్నాబాద్ రూరల్: కరీంనగర్ జిల్లాలో మెడికల్ కాలేజీ మంజూరు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించి మూడేళ్ల గడుస్తున్నా హామీ అమలుకు నోచుకోవడం లేదని, ఈ నెల 5న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేపట్టే ఆమరణ దీక్షకు ముందే సీఎం కరీంనగర్‌కు మెడికల్ కళాశాల మంజూరు చేస్తూ జీవో విడుదల చేయాలని డీసీసీ అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం హుస్నాబాద్ పార్టీ కార్యాలయంలో ఆమరణ దీక్ష వాల్ పోస్టర్లు విడుదల చేసి మాట్లాడారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్, నాయకులు సత్యనారాయణ, లింగారెడ్డి, నవీన్, శ్రీనివాస్, చంద్రయ్య పాల్గొన్నారు.



వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆమరణ దీక్షను విజయవంతం చేయండి

కోహెడ: కరీంనగర్‌లో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మెడికల్ కళాశాల కోసం చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా డీసీసీ బీసీ సెల్ కన్వీనర్ శంకర్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

బెజ్జంకిలో...

బెజ్జంకి: కరీంనగర్‌కు వైద్య కళాశాల మంజూరు చేయకపోవడాన్ని నిరసిస్తూ పొన్నం ప్రభాకర్ చేపట్టనున్న దీక్షకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీలు రాజయ్య, జయరాం, లక్ష్మణ్, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వనభోజనాలకు పొట్లపల్లి విద్యార్థులు



వనభోజనాలు చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

హుస్నాబాద్ రూరల్: మండలంలోని పొట్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు బుధవారం వనభోజనాలకు తరలివెళ్లారు. గ్రామ సమీపంలోని రేణుకా ఎల్లమ్మ వాగు, రేణుకా ఎల్లమ్మ గుట్ట, సమ్మక్క గద్దెల వద్ద ప్రకృతి అందాలను తిలకించారు. వనంలో వండిన వంటలను భుజించి ఆటపాటలతో ఆనందంగా గడిపారు.

ఇన్‌చార్జి ఎంపీడీవోగా అశోక్‌రెడ్డి



అశోక్‌రెడ్డిని సన్మానిస్తున్న లోక్‌సత్తా, స్ఫూర్తి సంస్థ ప్రతినిధులు

హుస్నాబాద్ రూరల్: మండల ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఈవోఆర్‌డీ కొత్త అశోక్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపీడీవో ముష్తాక్‌అలీ ఉద్యోగ విరమణ పొందడంతో అశోక్‌రెడ్డికి ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా పరిషత్ సీఈవో ఆదేశాలు జారీ చేశారు. బాధ్యతలు తీసుకున్న అశోక్‌రెడ్డిని లోక్‌సత్తా, స్ఫూర్తి సంస్థ ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, నాయకులు, అధికారులు లక్ష్మీకాంతారావు, సుధాకర్, లావణ్య, సరస్వతి పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

అక్కన్నపేట: మండలంలోని గండిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ సిద్దిపేట సేవా సంస్థ ఆధ్వర్యంలో మొరం శెట్టి రాములు నోటుపుస్తకాలు, బూట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు లక్ష్మణ్, కిరణ్, ప్రసాద్ పాల్గొన్నారు.

చదరంగంలో నిఖిల్‌కు ప్రథమ బహుమతి

హుస్నాబాద్ రూరల్: సిద్దిపేటలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో హుస్నాబాద్ లిటిల్ ఫ్లవర్స్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ నాలుగో తరగతి విద్యార్థి నిఖిల్ అండర్ 9 విభాగంలో ప్రథమ బహుమతి సాధించాడు. బుధవారం నిఖిల్‌ను పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శివప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు.



నిఖిల్‌ను అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

పద్మశాలి మండల కార్యవర్గం ఎన్నిక

బెజ్జంకి: పద్మశాలి సంఘం మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ద్యావనపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా బూట్ల శ్రీపతి, ప్రధాన కార్యదర్శిగా మత్స్య శేఖర్, సహాయ కార్యదర్శిగా సత్తయ్య, కోశాధికారిగా కొండా మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా సూర్యప్రకాష్, నారాయణ, లక్ష్మయ్య, లక్ష్మణ్, పట్టాభిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలీల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ముర్రుపాలతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది

మద్దూరు: తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని సర్పంచ్ శ్రీలత అన్నారు. బుధవారం మద్దూరు, గాగిళ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల్లో అంగన్‌వాడీ టీచర్లు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ శిశువు పట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలు తప్పక తాగించాలన్నారు. ముర్రుపాలతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాల వల్ల తల్లికి, బిడ్డకు మధ్య అనుబంధం బలపడుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం నిర్మల, రత్న, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు యాకమ్మ, దుర్గలత, భాగ్యమ్మ, ఆశ వర్కర్లు ఎల్లమ్మ, మంజుల, శోభ తదితరులు పాల్గొన్నారు.



తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ శ్రీలత

గోవర్ధనగిరిలో...

అక్కన్నపేట: మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు హేమలత, శ్రీమతి తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. హెల్త్ సూపర్‌వైజర్లు కనకయ్య, కొంరయ్య, ఏఎన్ఎం వనజ తల్లిపాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ రమ, ఏఎన్ఎం చంద్రకళ, ఆశ వర్కర్ హారిక పాల్గొన్నారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

కోహెడ: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో అలయన్స్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉచిత నేత్ర చికిత్స శిబిరం నిర్వహించనున్నట్లు ఆ క్లబ్ చైర్మన్ వీ భానుప్రకాష్, క్లబ్ కార్యదర్శి రాంచందర్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ కంటి ఆస్పత్రి వైద్యులు పరీక్షలు చేస్తారన్నారు. అవసరం ఉన్న వారికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ చేయించుకునే వారు ఒకరిని తోడు తీసుకరావాలని, అలాగే ఆధార్ కార్డు జిరాక్సు విధిగా తెచ్చుకోవాలన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని వారు కోరారు.

నగరపంచాయతీలో ఇష్టారాజ్య పాలన

హుస్నాబాద్ రూరల్: హుస్నాబాద్ నగరపంచాయతీలో అధికారుల ఇష్టా రాజ్యపాలన కొనసాగుతోందని ఒకటవ వార్డు కౌన్సిలర్ రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. వర్షాకాలంలో ట్యాంకర్ల ద్వారా నామమాత్రంగా నీటిని సరఫరా చేసి రూ. లక్షల్లో బిల్లులు చూపించారని తెలిపారు. అలాగే వీధి దీపాల టెండర్లలో చేతివాటం ప్రదర్శించారని ఆరోపించారు. నగరపంచాయతీ జమ, ఖర్చుల వివరాలను కౌన్సిల్‌కు సమర్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

కోహెడ: మండలంలోని సముద్రాల గ్రామంలో ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ మన ఊరు- మన ఎమ్మెల్యే పేరిట బుధవారం పర్యటించారు. గ్రామంలో రూ. 12లక్షలతో నిర్మించనున్న మహిళా స్వశక్తి భవనం, రూ. 10లక్షలతో నిర్మించనున్న మత్స్యకార్మిక సహకార సంఘ భవనం, కురుమ సహకార సంఘం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 5లక్షల్లో నిర్మించిన ధోబీఘాట్‌ను ప్రారంభించారు. బోత్సవం చేశారు. అనంతరం వీధుల్లో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల బాగోగులు తెలుసుకునేందుకు తాను పర్యటిస్తున్నట్లు వివరించారు. గ్రామంలోని వీరభద్రస్వామి ఆలయం వద్ద కల్యాణ మండపం, చెరువుల అభివృద్ధి, సీసీ రోడ్లు నిర్మించాలని ప్రజలు కోరడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. గ్రామంలో ఆరు యూనిట్లకు సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పలస్వామి, జడ్పీటీసీ లక్ష్మణ్, సర్పంచ్ లత, టీఆర్ ఎస్ జిల్లా నాయకులు రాజిరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ రాంరెడ్డి, ఎంపీటీసీలు భాగ్యలక్ష్మి, బాల్‌రాజ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీకాంత్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రమేష్, మండల ప్రత్యేక అధికారి వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాస్, తహసీల్దార్ నరేందర్, ఏఈలు శ్రీనివాస్, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'పింగళి' జయంతి

హుస్నాబాద్ టౌన్: జాతీయ పతాక సృష్టికర్త పింగళి వెంకయ్య జయంతిని బుధవారం తెలుగు వెలుగు, విజన్ టుడే సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామారావు, నాయకులు రమ్ము, కనుకయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

తెనుగుపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు

అక్కన్నపేట: మండలంలోని తెనుగుపల్లిలో బుధవారం ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. పాడిపంటలు, పిల్లా పాపలను చల్లంగా చూడాలని మహిళలు అమ్మవారికి మొక్కుకున్నారు. ప్రతి ఇంటి నుంచి బోనం తేవడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. వేడుకల్లో సర్పంచ్ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

విద్యారంగ సమస్యల పరిష్కారంలో విఫలం

హుస్నాబాద్ టౌన్: విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐఎస్‌బీ హుస్నాబాద్ డివిజన్ కోఆర్డినేటర్ శ్రీజన్ ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతి లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చందు, అజయ్‌కుమార్, వెంకటేష్, అనిల్, రాజ్‌కిరణ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
9
గజ్వేల్
సిద్దిపేట ● గురువారం 3 ఆగస్టు 2017
గజ్వేల్ । జగదేవ్‌పూర్ । ములుగు । వర్గల్ । కొండపాక । మర్కుక్ । రాయపోల్

గజ్వేల్‌లో సినిమాలు

సంతోష్ — ఫిదా
యాదగిరి — గౌతమ్‌నంద
తూప్రాన్
వెంకటేశ్వర — గౌతమ్‌నంద

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

జగదేవ్‌పూర్: విద్యుత్ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయడంతో వారు సానిక సబ్‌స్టేషన్‌లో బుధవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కరుణాకర్, ఏఈ అమరేందర్, సిబ్బంది బాబూరావు, నరేందర్‌రెడ్డి, సురేశ్, కృష్ణారెడ్డి, కనకయ్య, మల్లారెడ్డి, మారాటి కృష్ణమూర్తి, ఆంజనేయులు, మల్లేశం, అమర రాము తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సారథ్యంలోనే బంగారు తెలంగాణ సాధ్యం: శ్రీనివాస్



సభ్యత్వ రశీదు ఇస్తున్న టీఆర్‌ఎస్వీ నాయకులు

గజ్వేల్ అర్బన్: సీఎం కేసీఆర్ సారథ్యంలోనే బంగారు తెలంగాణ ఆవిర్భవిస్తుందని టీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్, జిల్లా కోఆర్డినేటర్ పాండుగౌడ్ అన్నారు. బుధవారం గజ్వేల్ బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లోని జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రమేశ్‌గౌడ్, నాయకులు అంజి, చంద్రం, కన్నాయాదవ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవల్లిలో ఆలయ నిర్మాణానికి భూమి పూజ



ఆలయ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

మర్కుక్: విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో సీఎం దత్తత గ్రామమైన ఎర్రవల్లిలో బుధవారం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని ఆ సంఘం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్య, నాయకులు నందం, బాలాచారి, బ్రహ్మాచారి, యాదగిరి, రమణయ్య, శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఆరె కటికెలు ఏకం కావాలి

కొండపాక: సామాజిక హక్కుల సాధనకు ఆరె కటికెలంతా ఏకం కావాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీందర్ పిలుపునిచ్చారు. బుధవారం కొండపాకలో ఆరె కటిక సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సభ్యత్వ నమోదు చేసి అన్ని మండల కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాలరాజు, నందులాల్, బాలకిషన్, యాదిలాల్, ఎల్లోజి, హర్షన్‌లాల్, సురేశ్‌లాల్, సత్యనారాయణ, ప్రసాద్, జానకిరాం తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణలో అధికారులు కీలకపాత్ర పోషించాలి

జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు

ములుగు: హరితహారంలో భాగంగా మండలంలో నాటిన మొక్కలను సంరక్షణలో అధికారులు కీలక పాత్ర పోషించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో హరితహారంపై అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10రోజుల నుంచి వర్షాలు పడడం లేదని, మొక్కలు వాడిపోయే ప్రమాదం అందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకుని మొక్కలకు నీళ్లు పోసే కార్యక్రమం చేపట్టాలన్నారు. మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. సమావేశంలో ఎంపీడీవో దిలీప్‌కుమార్, ఏపీవో సురేందర్, పంచాయతీ కార్యదర్శులు రాజగోపాల్, శాంతి, నర్సింలు, శ్రీనివాస్ పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు, పాఠశాలలో మొక్కను నాటుతున్న నర్సారెడ్డి

జగదేవ్‌పూర్‌లో హరితహారం

జగదేవ్‌పూర్: మండల కేంద్రంలో బుధవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ నర్సారెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాట డంతో పాటు సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జడ్పీటీసీ రామచంద్రం, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, సర్పంచ్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

తెల్ల పందుల పెంపకానికి ప్రభుత్వ ప్రోత్సాహం

తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జాయింట్ సెక్రటరీ వనం రమేశ్



మాట్లాడుతున్న ఎరుకల సంఘం నాయకులు

వర్గల్: రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల కులస్తుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తోందని తెల్ల పందుల పెంపకానికి రాయితీ ఇస్తోందని, ఈ పథకాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జాయింట్ సెక్రటరీ వనం రమేశ్ సూచించారు. బుధవారం వర్గల్ ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద ఎరుకల సంఘం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ఎరుకలకు అందాలంటే మండలాల వారీగా సహకార సంఘాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై తెల్ల పందుల పెంపకం పథకం అమలు చేస్తోందన్నారు. అందుకోసం జీవో విడుదల చేయడం జరిగిందన్నారు. ఎరుకల కులస్తులకు జీవనాధారమైన పందుల పెంపకం పూరాతన కాలం నుంచి వస్తోందన్నారు. కుల వృత్తులను ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మల్లేశం, వెంకటేశం, కెమ్మసారం, ఎల్లయ్య, యాదయ్య, నర్సయ్య, పాండు, పెద్ద యాదగిరి, భిక్షపతి, నర్సింలు, పెద్ద నర్సింలు, రవి, కూరకుల నర్సింలు, సుదాకర్, రమేశ్, అశోక్, ఆంజనేయులు, పరమేశ్వర్, వేణు, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

యాదవుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: అంజిరెడ్డి



గొర్రెలను పంపిణీ చేస్తున్న అంజిరెడ్డి

ములుగు: రాష్ట్రంలో యాదవుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వ కృషి చేస్తోందని టీఆర్‌ఎస్ మండల యూత్ విభాగం అధ్యక్షుడు భట్టు అంజిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బండమైలారంలో గొల్లకుర్మలకు సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు యాదవులను పట్టించుకోలేదని ఆరోపించారు. సీఎం కేసీఆర్ 75శాతం సబ్సిడీతో గొర్రెలను పంపిణీ చేసి గొల్లకుర్మల ఆర్థిక పురోగతికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, నాయకులు వీరేశం, బాల్‌రాజు, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామస్వామి

కొండపాక: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలో బందారం గ్రామంలోని పాఠశాలలో టీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు సమాజానికి పునాదిలాంటివని, పాఠశాలల ప్రతిబింబమే సమాజమన్నారు. కార్యక్రమంలో టీటీఎఫ్ నాయకులు కనకయ్య, నర్సింహచారి, వెంకటయ్య, రాములు, రాజయ్య, రామచంద్రం, ప్రసాద్, భాస్కర్, భారతి, ఎస్వీఎల్ఎన్.రెడ్డి, వనజారాణి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు సభ్యత్వం ఇస్తున్న రామస్వామి

స్వయం ఉపాధి యూనిట్లకు దరఖాస్తుల స్వీకరణ

వర్గల్: ఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి యూనిట్లకు అర్హులైన యువతీ యువకుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ రుణాలు పొందాలనుకునే వారు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో జతచేసి ఈ నెల 15వ తేదీలోగా ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. దరఖాస్తు దారుల వయస్సు 21 సంవత్సరాల నుంచి 50సంవత్సరాల మధ్యలో ఉండాలన్నారు.

తల్లిపాలతో శిశువుకు సంపూర్ణ ఆరోగ్యం

కొండపాక: తల్లిపాలు తాగిన పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి స్వప్న అన్నారు. కొండపాక మండలం దుద్దెడలో బుధవారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు ముర్రుపాలు తాగించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, చేర్యాల సీడీపీవో సంతోషి, సూపర్‌వైజర్ పద్మ, ఎంపీటీసీ భూమవ్వ, ఎఎన్ఎం, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. తిప్పారంలో జరిగిన తల్లిపాల వారోత్సవాలలో సర్పంచ్ నాగరాణి, సైన్స్ టీచర్ శ్రీనివాస్, ఏఎన్ఎం లలిత, అంగన్‌వాడీలు విజయలక్ష్మి, శ్యామల, ఆశ వర్కర్ సత్యలక్ష్మి బాలింతలు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కార్మికులను క్రమబద్ధీకరించాలి

గజ్వేల్ రూరల్: ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కార్మికులను పర్మనెంట్ చేయాలని సీఐటీయూ గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు బండ్ల స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ కార్మికులను క్రమబద్ధీకరించిన సీఎం కేసీఆర్‌కు సీఐటీయూ తరపున కృతజ్ఞతలు తెలిపారు. కానీ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కార్మికులు ఆ జాబితాలో లేకపోవడం బాధాకరమన్నారు. ఎన్నో ఏళ్లుగా ట్రాన్స్ ఫార్మర్లను బాగు చేస్తూ జీవనం సాగిస్తున్న కార్మికులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించి అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా సంఘాలతో కలిసి ప్రభుత్వంపై పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వరాలతల్లి.. వరలక్ష్మి

- ధన, ధాన్య, సంతానం, ఐశ్వర్యం వంటి సంపదలిచ్చే అమ్మవారు
- శ్రావణమాసంలోని పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రోజు ప్రత్యేక పూజ
- 4న వరలక్ష్మీ వ్రతం
- పంచామృతాలతో అమ్మవారికి అభిషేకం
- ఆచారాన్ని బట్టి బంగారు బిళ్లపై లక్ష్మీదేవి ఆకారం ముద్రణ



కొమురవెల్లి రూరల్ : వరదాయిని వరలక్ష్మి. అష్టలక్ష్ములు అనుగ్రహించే ధన, ధాన్య, సంతానం, ఐశ్వర్యాల వంటి అనేక సంపదలు వరలక్ష్మిని ఆరాధించడం వల్ల పొందవచ్చునని భక్తుల విశ్వాసం. విష్ణుమూర్తి అర్ధాంగి అయిన మహాలక్ష్మిని ఆరాధించడం వల్ల కోరిన కోరికలన్నీ తీరుతాయని ప్రజల నమ్మకం. శ్రావణమాసంలోని పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. వ్రతం సందర్భంగా వరలక్ష్మీ అమ్మవారి ప్రతిమను సిద్ధం చేసుకుంటారు. అలంకరించిన స్థలంలో పైన కలశస్థాపన చేసి, గణపతి పూజ పూర్తి చేసి పంచామృతాలతో అమ్మవారి ప్రతిమను అభిషేకిస్తారు. అన్ని ఉపచారాలతో పూజ పూర్తి చేసి రమ్యమైన హారతులతో ప్రార్థన చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో వంశపారంపర్య సాంప్రదాయాన్ని అనుసరించి బంగారు బిళ్ల (కాసు) పై లక్ష్మీదేవి ఆకారాన్ని ముద్ర వేయించి పూజిస్తారు. సంవత్సరానికి ఒకటిచొప్పున ఏర్పడిన ఈ కాసులను పేర్చి మెడలో ధరిస్తారు. వడికిన దారముతో దోరము తయారు చేసి అమ్మవారి ముందుంచి అర్చిస్తారు. షడ్రుచులతో తయారుచేసిన పక్వ పదార్థాలను నివేదన చేస్తారు. ముత్తైదువులను, ఇరుగుపొరుగు వారిని ఆహ్వానించి ఫలపుష్పాలను, పసుపుకుంకుమలతో కూడిన వాయనాన్ని దానం చేస్తారు. నూతన వస్త్రాలను ఇచ్చి నమస్కరిస్తారు.



వరలక్ష్మీదేవి శ్లోకం



పాలకడలిన శయనించు ప్రభువు చెంత
మేలిముసుగున ముంగురుల్ సుడులు తిరుగ
వాసమున్నట్టి శ్రీ వాసుదేవు పత్ని
వేడుకుందును వరలక్ష్మీ వేగరమ్ము.
కళలు గురిసెడి ముఖమున కాంతులీన
చిన్ని నుదుటను సింధూర తిలకమొప్ప
కనుల మెరుపులు జగతి వెన్నెలను పరువ
వేడుకొందును వరలక్ష్మీ వేగరమ్ము.
మందహాసము మదిని చందనము గురియ
కంకణమ్ముల ఖణ ఖణ ధ్వనులు జేయ
ఘల్లు ఘల్లున గజ్జెలందియలు మ్రోయ
వేడుకొందును వరలక్ష్మీ వేగరమ్ము.



-పార్నంది రాధాశర్మ, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు



ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ హోల్డర్ ధ్రువీకరణ పత్రం, జ్ఞాపికతో ఎన్నవెల్లి రాజమౌళి (ఫైల్)



సిద్దిపేటలోని తులిప్స్ కాన్సెప్ట్ స్కూల్‌లో రాజమౌళిని సన్మానిస్తున్న విద్యార్థినులు (ఫైల్)

చిన్నారుల చెంతకు

కథల తాతయ్య

కథ.. ఒక్కొక్కరు ఒక రకంగా చెబుతారు. అందులో ఎన్నవెల్లి రాజమౌళిది ప్రత్యేక విధానం. విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో చెప్పడం ఆయన ప్రత్యేకత. పాఠశాలల్లో రాజమౌళి ప్రదర్శన గంట వరకు ఉంటుంది. కథలు చెప్పేటపుడు పిల్లలను ఆ కథలో భాగస్వాములుగా చేస్తాడు. నవ్వుతాడు.. నవ్విస్తాడు. తన మాటలతో ఆనందపరుస్తాడు. అందుకే ఆయన కథంటే చిన్నారులకు ప్రాణం. ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ చేశాక సొంత ఖర్చులతో బాల వికాస యాత్ర పేరిట తెలంగాణ అంతటా పర్యటిస్తున్నారు. ఈయన బాల సాహిత్యంలో పలు కథలు, గేయాలు రచించి పుస్తకాలు ప్రచురించారు.



తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉత్తమ సాహితీవేత్తగా శాతవాహన విశ్వ విద్యాలయం ఉపకులపతి కడారు వీరారెడ్డిచే జ్ఞాపిక తీసుకుంటున్న రాజమౌళి (ఫైల్)



తొగుట మండలం బంజేరుపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో కథ చెబుతున్న ఎన్నవెల్లి రాజమౌళి(ఫైల్)

- తెలంగాణ అంతటా బాల వికాస యాత్రకు సిద్ధమైన ఎన్నవెల్లి రాజమౌళి
- జూన్‌లో రెండో విడత యాత్ర ప్రారంభం
- ఉత్తమ ఉపాధ్యాయునిగా, బాల సాహిత్యంలో కవిగా గుర్తింపు
- విద్యార్థుల ఆనందమే పరమావధిగా జీవిస్తున్న రచయిత
- ఆయన కథ వినడమంటే చిన్నారులకు చాలా ఇష్టం

సిద్దిపేట : సిద్దిపేట మండలం తడ్కపల్లికి చెందిన ఎన్నవెల్లి రాజమౌళి తాతయ్య నాగేంద్రయ్య (నానమ్మ అన్న) సంస్థానాల్లో హరికథలు చెప్పి సన్మానం పొందారట. ఆయన ప్రభావం రాజమౌళిలో బాల్యం నుంచే పడింది. హైస్కూల్ చదివే రోజుల్లో సినిమా అయినా భాగవతమైనా, హరికథైనా చూస్తే తర్వాత తోటి మిత్రుల ఎదుట అభినయంతో ప్రదర్శించేవారు. పెద్ద వాడయ్యాక నిరుద్యోగిగా ఎన్ని బాధలు వచ్చినా, సంతోషమొచ్చినా సినిమా పాటలు పాడుకుని ఊరట పొందేవారు. ఈ అనుకరణ, కథలు చెప్పే విధానం, పాటలు పాడే విధానం ఉపాధ్యాయ వృత్తిలో బాగా ఉపయోగపడిందని రాజమౌళి అంటారు.

ఉపాధ్యాయుడిగా

ఎన్నవెల్లి రాజమౌళి 1982 లో నారాయణఖేడ్ మండలం తుర్కపల్లిలో టీచర్‌గా ఉద్యోగంగా చేరారు. 2011 డిసెంబర్‌లో తొగుట మండలం ఘనపురం ప్రాథమిక పాఠశాలలో పదవీ విరమణ పొందారు. 2005లో ఆంధ్రజ్యోతి- ఎమెస్కో సంయుక్తంగా నిర్వహించిన బడి నేర్పిన పాఠాలు వ్యాస సంకలనంలో ఈయన రచనకు చోటు దక్కింది. ఈ సంకలనం కోసం 1100మంది వ్యాసాలు పంపగా రాజమౌళి రచించిన ఒడి నుంచి బడికి- బడి నుంచి గుడికి వ్యాసం ప్రచురితమైంది. ఈ రచనకు పారితోషికం లభించడమే కాక రాష్ట్ర బహుమతి పొందినట్లు ధ్రువపత్రంతో పాటు స్వర్ణపతకంతో సత్కారం పొందారు. 2007లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. 1997లో స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల సందర్భంగా నాగరికుల జవాబుదారీ అంశంపై పది నినాదాలు రాసిన ఆయనకు రాష్ట్ర స్థాయి బహుమతి లభించింది. 2005లో విద్యార్థులలో విలువలు పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అంశంపై రాసిన వ్యాసానికి లయన్స్ క్లబ్‌వారు బంగారు పతకంతో సత్కరించారు. 1999 సంవత్సరంలో తడ్కపల్లిలో సంచార జాతికి చెందిన ఇద్దరు కొట్టుకోవడంతో ఒకరు మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు వచ్చి కేసు చేసేంతవరకు గాయపడిన వ్యక్తి అలాగే ఉండాలని వీఏవో అభ్యంతరం చెప్పినా పట్టించుకోకుండా అతన్ని సిద్దిపేట ఆస్పత్రిలో చేర్పించినందుకు రెడ్ అండ్ వైట్ ఢిల్లీ వారు బ్రేవరీ అవార్డు అందజేశారు.

ఉద్యోగ విరమణ అనంతరం

ఉపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ అనంతరం తన శిష్యుని వివాహానికి భార్య మల్లేశ్వరితో బస్సులో జోగిపేట వెళ్తుండగా పాఠశాలలకు వెళ్లి కథలు, పద్యాలు వినిపించాలనే ఆలోచన వచ్చిందని రాజమౌళికి వచ్చింది. ఆ విషయం తన మిత్రుడు వర్కోలు లక్ష్మయ్యకు చెప్పగానే బాగుంటుందని ప్రోత్సహించారు. ఎప్పుడు, ఎలా ప్రారంభించాలని ఆలోచిస్తుండగా 2012 జూన్‌లో అప్పటి తొగుట ఎంఈవో రాజేశ్వర్‌రెడ్డి రాజమౌళికి ఫోన్ చేశారు. అప్పటికే కథల రాజుగా దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందించిన ఆయన ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి కథలు చెప్తానంటే సర్క్యులర్ ఇస్తానని చెప్పారు. ఆయన ప్రోత్సాహంతో తొగుట మండలంలోని పల్లెపహాడ్‌లోని ప్రాథమికోన్నత పాఠశాలలో బాలవికాస యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ యాత్ర పేరిట తెలంగాణలోని 263 పాఠశాలల్లో స్వచ్ఛందంగా కార్యక్రమాలు నిర్వహించారు. అలా చేసినందుకు 2015లో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో రాజమౌళికి చోటు లభించింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం 2015లో సిద్దిపేట మండల స్థాయిలో ఉత్తమ సాహితీ వేత్తగా రూ.10,116లతో ప్రభుత్వ సత్కారాన్ని ఆయన పొందారు. అదే సంవత్సరం కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయం వారిచే రాష్ట్ర స్థాయి ఉత్తమ సాహితీ వేత్తగా అవార్డు అందుకున్నారు. ఇలా పలుమార్లు తన ప్రత్యేకతను చాటుకుంటూ రాజమౌళి ఎన్నో అవార్డులు అందుకున్నారు.

రాగయుక్తంగా, భావయుక్తంగా

పాఠశాలల్లో రాజమౌళి ప్రదర్శన గంట వరకు ఉంటుంది. పద్యాలు రాగయుక్తంగా, భావయుక్తంగా పాడి పిల్లలతో పాడించడం ఆయన ప్రత్యేకత. కథలు చెప్పేటపుడు పిల్లలను ఆకథలో భాగస్వాములుగా చేస్తాడు. నవ్వుతాడు, నవ్విస్తాడు. మొత్తంపై హాస్యంతో అలరిస్తాడు. బాలవికాస యాత్రలో ఆయన ఎన్నో సన్మానాలు పొందారు. మొదట్లో ఎంఈవోలు సర్క్యులర్లు ఇచ్చినా తర్వాత కాలంలో వివిధ పత్రికల్లో వచ్చిన వార్తలే ఆయనకు మార్గదర్శనం చేశాయి. వార్తల కటింగ్‌లు లామినేషన్ చేసుకొని ప్రధానోపాధ్యాయలకు చూపించగానే ప్రదర్శన ఇవ్వడానికి ముందుకొచ్చేవారు. పూర్వ మహబూబ్‌నగర్ జిల్లాలోని షాద్‌నగర్‌లో బంధువుల పెళ్లికి వెళ్లినపుడు అక్కడున్న ఒక పాఠశాలకు వెళ్లి ప్రదర్శన ఇవ్వడం చూస్తే ఆయనకు కథలు చెప్పడంలో ఉన్న ఆసక్తి ఏమిటో మనకు తెలుస్తుంది. ఇలా బంధువులు, చివరకు కన్న కూతురు ఇంటికి వెళ్లినపుడు, భద్రాచలంలాంటి క్షేత్రాలకు వెళ్లినప్పుడు కూడా ఆయన సమీపంలోని పాఠశాలలను బాల వికాస యాత్ర కు వేదికలుగా మలుచుకున్నారు. పాఠశాలలకు వెళ్లినపుడు ప్రధానోపాధ్యాయుల స్పందనలు రాయిస్తే నాలుగు డైరీలు నిండాయి. ఇప్పుడు 5వ డైరీలో ఆయన రాయిస్తున్నారు. ఇలా మొదటి విడత బాల వికాస యాత్రలో పూర్వపు తెలంగాణ పది జిల్లాలలోని 24 మండలాలల్లో 263 ప్రదర్శనలు ఇచ్చారు. బాలవికాస యాత్ర ఐదేళ్లు పూర్తి చేసుకుంది. తాను మొదట వెళ్లిన పాఠశాలల విద్యార్థులు ఇప్పుడు హైస్కూళ్లకు వెళ్లారు. అంతటా కొత్త పిల్లలుంటారని భావించిన ఎన్నవెల్లి రాజమౌళి 2017 జూన్ 28న తాను మొట్టమొదట బాల వికాస యాత్ర ప్రారంభించిన పల్లెపహాడ్ ప్రాథమిక పాఠశాల నుంచే రెండో విడత యాత్రకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికీ పలు పాఠశాలల్లో ప్రదర్శనలిచ్చారు.

ముద్రిత రచనలు

చిలుక పలుకులు(బాల గేయాలు), బాలల మనస్తత్వాలు (విద్యా విషయక వ్యాస సంపుటి), నేను, పూర్ణాంగి(కవిత సంపుటిలు), భక్తపోతన(భారత,భారతీ పుస్తకమాల), ఎన్నవెల్లి కథలు, అమ్మమ్మ కథలు(బాలల కథలలు) పుస్తకాలను రాజమౌళి ప్రచురించారు. కథలు, కవితలు పలు పత్రికల్లో ప్రచురితమయ్యాయి.

శక్తి ఉన్నంత వరకు బాల వికాస యాత్ర నిర్వహిస్తా

కథల తాతయ్యగా, బాల సాహితీ శిల్పిగా నాకు లభించిన గుర్తింపునకు అనుగుణంగా నా శరీరంలో శక్తి ఉన్నంత వరకు బాల వికాస యాత్ర నిర్వహిస్తా. ఎన్ని అవార్డులు వచ్చినా, రివార్డులు వచ్చినా వాటన్నింటికంటే పిల్లల ఆనందమే నాకు ఇష్టం. వారితో లీనంకావడమే నాకు పెద్ద అవార్డు. పిల్లల ముద్దుముద్దు మాటలు వినడమంటే మక్కువ. - ఎన్నవెల్లి రాజమౌళి

ఉద్యోగం లేదు..

ఆటోనే జీవనాధారం



- చదివిన చదువులకు తగిన జాబ్‌లు రాకపోవడంతో స్వయం ఉపాధిని ఎంచుకున్న యువకులు
- ఇబ్బందుల మధ్య జీవనం
- ఆటోలు నిలిపేందుకు స్టాండ్‌ల సమస్య
- సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్న డ్రైవర్లు

నారాయణఖేడ్ : చదివిన చదువులకు అనుగుణంగా ఉద్యోగాలు రాకపోవడంతో వారంతా ఆటోడ్రైవర్లుగా మారారు. కుటుంబ పోషణకు రేయింబవళ్లు అష్టకష్టాలుపడుతున్నారు. నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన కొందరు యువకులు ఉద్యోగావకాశాలు లేకపోవడంతో గత్యంతరం లేక ఆటోవాలాలుగా మారారు. ఇందులో కొందరు ఆటోలు కొనేందుకు డబ్బుల్లేక రోజూ అద్దె ప్రాతిపాదికన ఇతరుల ఆటోలు నడుపుతున్నారు. మరికొందరు ఫైనాన్సర్ల ఆర్థిక సహాయంతో ఆటోలను కొనుగోలు చేసి నడుపుతున్నారు. ఉదయం లేచింది మొదలు రాత్రి వరకు కష్టపడి ఆటోలు నడుపుతున్నా.. తమకు మిగిలేది అంతంత మాత్రమేనని ఈ యువకులు ఆవేదన చెందుతున్నారు. అలాగే మరిన్ని ఇబ్బందులను వీరు ఎదుర్కొంటున్నారు. కొన్నిసార్లు పోలీసుల వేధింపులతో భయంభయంగా ఆటోలు నడపాల్సి వస్తుంది. పెరిగిన నిర్వహణ చార్జీల వల్ల సామర్థ్యానికి మించి ప్రయాణికులను చేరవేస్తేనే గిట్టుబాటు అవుతుంది. కొన్ని సార్లు ప్రయాణికులు దొరకని పరిస్థితి కూడా ఉంటుంది. ఆ పరిస్థితుల్లో గంటల తరబడి వారి కోసం నిరీక్షణ చేయాల్సి ఉంటుంది. దీంతో చాలాసార్లు రాత్రిదాకా వేచి చూసిన ప్రయాణికులు లేక ఒట్టి చేతులతో ఇంటికి వెళ్లిన సందర్భాలున్నాయని ఈ ఆటో డ్రైవర్లు ఆవేదన చెందుతున్నారు. తాము సేవా దృక్పథంతోనే పని చేస్తున్నప్పటికీ కనీసం తమకు ఆటోలు నిలపడానికి అడ్డాలు కూడా లేవని వీరు పేర్కొంటున్నారు. ప్రభుత్వపరంగా ఎలాంటి ప్రోత్సాహకాలు లేవన్నారు. ఆటో నడప డానికి లైసెన్సులు కూడా పొందలేని పరిస్థితుల్లో కొందరు ఉన్నారని, ప్రభుత్వం ఆటో వాలాలను ఆదరించాలని వీరు కోరుతున్నారు. తమకు కూడా ప్రభుత్వం ఇతర వృత్తుల వారికి అందిస్తున్న విధంగా కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు ఇప్పించడమే కాకుండా విద్యార్హతలతో నిమిత్తం లేకుండా డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలని పేర్కొన్నారు. ఇక 50 సంవత్సరాల వయస్సు నిండిన వారికి ప్రతి నెలా పించన్ సౌకర్యం కల్పించాలని ఆటో కార్మికులు కోరుతున్నారు.



ఆటో నడుపుతున్న సంజీవన్‌రావుపేటకు చెందిన రాములు

భయం భయంగా ఆటో నడుపుతున్నాం



కుటుంబ పోషణ కోసం చదువుకున్న చదువుకు ఉద్యోగం లేక ఆటో డ్రైవర్‌గా మారాను. ఉదయం లేచింది మొదలు ఆటో తీసుకుని ఇంటి నుంచి బయల్దేరుతాను. ప్రయాణికుల కోసం వెళ్తున్న క్రమంలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయోనని భయంభయంగా ఆటో నడపాల్సి వస్తుంది. మేము ఆటోలను నిలపడానికి కనీసం అడ్డాలు కూడా లేవు. అందువల్ల ప్రభుత్వం ఆటో అడ్డాలను ఏర్పాటు చేసి అధికారుల వేధింపులు ఉండకుండా చూడాలి.

- ఖాజా, ఆటో డ్రైవర్, నాగల్‌గిద్ద

ఆటోల కొనుగోలుకు కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇప్పించాలి

స్వయం ఉపాధి పొందడం కోసం ఆటోలను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇప్పించాలి. నేత కార్మికులు, గీతా కార్మికులకు ఇస్తున్న మాదిరిగా మాకు కూడా పించన్ ఇప్పించాలి. డబుల్ బెడ్‌రూం గృహాలు కూడా ఇవ్వాలి.

- రాజు, ఆటో డ్రైవర్ , దామర్‌గిద్ద



విద్యార్హతతో నిమిత్తం లేకుండా ఆటో డ్రైవర్లందరికీ లైసెన్సులు ఇవ్వాలి



ఆటోలు నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న ఆటోవాలాలందరికీ విద్యార్హతతో నిమిత్తం లేకుండా డ్రైవింగ్ లైసెన్సులు ఇవ్వాలి. నారాయణఖేడ్ ప్రాంతంలో ఆటోలపై ఆధారపడి దాదాపు ఐదు వందల మంది వరకు జీవనం కొనసాగిస్తున్నారు. ఆటోలపై ఆధారపడిన వారికి స్వంత ఆటోల కొనుగోలు చేసేందుకు కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇప్పించాలి.

- చిరంజీవి, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి

‘ఫోర్బ్స్’ ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?

1. **‘మ్యాన్ బుకర్ ప్రైజ్-2017’ ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?**
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రి ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. **ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన ‘మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో’ను రచించింది?**
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. **మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?**
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. **డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?**



ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్

5. **డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?**
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. **ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?**
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. **ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?**
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. **అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?**
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. **ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?**
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. **అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?**
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. **ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?**
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. **దేశంలోనే తొలిసారిగా ‘ఆన్ గో’ అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?**
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. **నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలసిజి అంటే?**
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. **ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?**
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. **ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?**
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం



ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

16. **ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?**
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. **కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?**
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. **బెంగాల్ ప్రభుత్వం అందించే ‘మహానాయక్ సమ్మాన్-2017’ అవార్డు గ్రహీత?**
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. **‘ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021’కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?**
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. **దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?**
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. **'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?**
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. **కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో ‘రామన్ మెగసెసె’ అవార్డు పొందింది?**
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటౌ(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. **యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?**



ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబందు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ

24. **తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?**
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. **సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?**
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. **ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?**
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. **పనామా పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?**
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రిక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. **2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?**
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. **దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?**
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. **ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?**
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. **2017 జూలై 27న ‘సిమోర్గ్’ అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?**
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. **ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?**
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. **హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?**
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. **ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?**
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. **ఇటీవల చైనాలోని ఫుజియల్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?**
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయుయు డి) ఇయాంగ్

36. **‘ఫోర్బ్స్’ ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?**



ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)

37. **ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?**
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. **ప్రపంచంలోనే 100 శాతం ‘గ్రీన్ రైల్వే’గా ఇటీవల గుర్తింపు పొందినది?**
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. **2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?**
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్టలెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. **‘హంబంటోటా’ పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?**
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

1) సి	7) సి	13) ఎ	20) బి	27) సి	34) సి
2) డి	8) ఎ	14) డి	21) సి	28) సి	35) ఎ
3) బి	9) డి	15) బి	22) డి	29) బి	36) బి
4) సి	10) ఎ	16) డి	23) డి	30) డి	37) బి
5) డి	11) సి	17) బి	24) బి	31) బి	38) డి
6) సి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) సి
		19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

సింగరేణి కాలరీస్

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్- **బదిలీ వర్కర్ కేటగిరీ 1 (అండర్ గ్రౌండ్)** పోస్టుల భర్తీకోసం షెడ్యూల్డ్ తెగలకు చెందిన పురుషుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులను తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకించారు.
మొత్తం ఖాళీలు: 665
అర్హత: పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: పదోతరగతి స్థాయిలో నిర్వహించే రాత పరీక్ష ద్వారా
మాధ్యమం: తెలుగు
వేతనం: రోజుకి రూ.604.33
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 7 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
చిరునామా: జి. ఎం(పర్సనల్), ద సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, రిక్రూట్‌మెంట్ సెల్, కొత్తగూడెం కాలరీస్ - 507101, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా, తెలంగాణ.
వెబ్‌సైట్: www.scclmines.com

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.
ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ
టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్
వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే
ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in


జిటిబిహెచ్


న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న
దరఖాస్తు ఫీజు: రూ.500
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8
చిరునామా: Medical Director, GTB Hospital, Delhi
వెబ్‌సైట్: http://www.delhi.gov.in

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these
2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these
3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these
4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these
5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these
6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these
7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700
8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
